Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

ఆదివారం, జూన్ 1, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఈశాన్య రాష్ట్రాల్లో వరద బీభత్సం.. 30 మంది మృతి



గౌహతి: దేశంలోని ఈశాన్య రాష్ట్రాలను ఆకస్మిక వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. ఇదే తరుణంలో గత రెండు రోజుల్లో కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో 30 మంది మృతి చెందారు. అస్సాం, అరుణాచల్, మేఘాలయ, మణిపూర్, మిజోరం రాష్ట్రాలు ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడుతున్న ఘటనలతో అతలాకుతలమవుతున్నాయి. అస్సాంలోని 12 జిల్లాల్లోని 60 వేల మంది ప్రజలు వరదలకు ప్రభావితమయ్యారు.



## బుల్లెట్లకు ఫిరంగి గుళ్లతో బదులిస్తాం

మధ్యప్రదేశ్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

రాణీ అహల్యాబాయి స్మారకంగా రూ.300 నాణెం

భోపాల్‌లో రాణి అహల్యాబాయీ హోల్కర్ విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న మోదీ

2లో

## ‘టెన్త్’లో మీరు, మీ కొడుకు ఫెయిల్



# దేవుడు కరుణిస్తే పింఛను పెంచుతా

## ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం

నాయకులు, అధికారులను కొనే పరిస్థితికి బియ్యం మాఫియా

నాది దేగకన్ను.. ఎవరు తప్పుచేసినా టెక్నాలజీతో కనిపెడతా

జూన్ 12 నుంచి పాలనలో గేర్ మారుస్తా

చెయ్యేరు ప్రజా వేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు

పేదల ఆదాయం, జీవనప్రమాణాలు పెరిగి 2029 నాటికి పేదరికం లేని సమాజం ఏర్పడాలని.. ఆర్థిక అసమానతలు తొలగాలనే లక్ష్యంతో పీ4 అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ప్రధాని మోదీ, తాను, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆలోచించేది రాష్ట్ర అభివృద్ధి కోసమే అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం చెయ్యేరులో శనివారం నిర్వహించిన పీ4 ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. భగవంతుడు





## ఆయనపై ఈగ వాలినా ఊరుకోం

- కాళేశ్వరం కమిషన్ నోటీసులకు వ్యతిరేకంగా 4న ఇందిరాపార్క్ వద్ద ధర్నా
- కేసీఆర్‌కు బీఆర్ఎస్, జాగృతి రెండు కళ్లు
- తెలంగాణ జాగృతిలో ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, సిక్కు, క్రిస్టియన్ విభాగాలు ఏర్పాటు చేస్తాం
- బీసీ బిల్లుపై కేంద్రం తాత్సారం.. బీజేపీకి సెగ తగిలేలా ఉద్యమిస్తాం: కవిత
- జాగృతి నూతన కార్యాలయం ప్రారంభం

హైదరాబాద్, :బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. తెలంగాణ జాతిపిత అని, ఆయనకు నోటీసులు ఇవ్వడమంటే యావత్తు తెలంగాణకు నోటీసులిచ్చినట్లేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కేసీఆర్‌పై ఈగ వాలినా తాము ఊరుకోబోమని హెచ్చరించారు. కేసీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ ఒక కన్ను

2లో



# ప్రపంచ సుందరి ‘సుచాత’

థాయ్‌లాండ్ సుందరికి కిరీటం

మొదటి రన్నరప్‌గా ఇథియోపియా భామ

రెండు, మూడో రన్నరప్‌లుగా పోలండ్, మార్టినిక్ సుందరీమణులు

సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో విజేతల ప్రకటన



హైదరాబాద్: థాయ్‌లాండ్ భామ ఓపల్ సుచాతకు ప్రపంచ సుందరి కిరీటాన్ని అలంకరిస్తున్న మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా పిజ్కోవా. చిత్రంలో మొదటి రన్నరప్ ఇథియోపియా యువతి హాసెట్ డెరెజే, రెండో రన్నరప్ మిస్ పోలండ్ మయా క్లైడా, మూడో రన్నరప్ మార్టినిక్ భామ ఆరేలి జోచిమ్ మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని థాయ్‌లాండ్ సుందరి ఓపల్ సుచాత సొంతం చేసుకున్నారు. మొదటి రన్నరప్‌గా ఇథియోపియా భామ హాసెట్ డెరెజే, రెండో రన్నరప్‌గా మిస్ పోలండ్ మయా క్లైడా, మూడో రన్నరప్‌గా మార్టినిక్ భామ ఆరేలి జోచిమ్ నిలిచారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో విజేతలను మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సీఈవో జూలియా మోర్లే ప్రకటించారు.

మిగతా 2లో

## ప్రతినెలా 1 నుంచి 15 వరకు సరుకుల పంపిణీ

ఉదయం 8-12, సాయంత్రం 4-8 వరకు షాపులు తెరిచే ఉంటాయి

దివ్యాంగులు, వృద్ధులకు ఇంటివద్దకే రేషన్ అందించే సౌకర్యం

గత ప్రభుత్వ ఇంటింటి రేషన్ విధానంపై పవన్ విమర్శలు

రాష్ట్రంలోని పేద కుటుంబాలకు జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారానే నిత్యావసర సరుకులను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఇకపై ప్రతినెలా ఒకటో తేదీ నుంచి పదిహేనో తేదీ వరకు చౌక ధరల దుకాణాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. ఈ దుకాణాలు



మిగతా 2లో



## బీజేపీతో పొత్తు ఉంటుందని ఏమార్చారు

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాతో టచ్‌లోకి..

వచ్చినప్పుడల్లా కేసీఆర్ ఇదే చెప్పారు: సంజయ్

కరీంనగర్,: గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీలోని చాలా మంది ఎమ్మెల్యేలు బీజేపీతో టచ్‌లోకి వచ్చారని.. అలా జరిగిన ప్రతిసారీ కేసీఆర్ ఎమ్మెల్యేలతో సమావేశమై

మిగతా 2లో

# పదేళ్లలో సబ్‌ప్లాన్ నిధులు ఖర్చు చేయలేదు



- మేం వచ్చాక 17,169కోట్ల కేటాయింపు
- గిరిజనుల హక్కులు కాపాడేలా నల్లమల్ల డిక్లరేషన్ ఇచ్చాం: భట్టి విక్రమార్క
- గిరిజనుల హక్కులను రక్షించాలి: మీనాక్షి

కొత్తగూడెం:గత పదేళ్లలో రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ సర్కారు గిరిజనుల కోసం సబ్‌ప్లాన్ నిధులను ఏ మాత్రం ఖర్చు చేయలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.17,169కోట్లను కేటాయించామని డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కిన్నెరసానిలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న కాంగ్రెస్ తెలంగాణ ఆదివాసీ కార్యకర్తల సమ్మేళనం ముగింపు సమావేశం శనివారం జరిగింది. ఈ

మిగతా 2లో

వాయిస్ టుడే

ఆదివారం,
జూన్ 1, 2025

## ‘టెన్త్’లో మీరు, మీ కొడుకు ఫెయిల్

గుంటూరు: పదో తరగతి పరీక్ష పేపర్ల మూల్యాంకనంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, విద్యా వ్యవస్థే ఇలా ఉంటే మిగతా వాటిని ఎంత ఘోరంగా నడుపుతున్నారోనని సీఎం చంద్రబాబుకు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చురకలంటించారు. ఈ మేరకు నాలుగు పాయింట్లతో కూడిన సందేశాన్ని ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. “చంద్రబాబు గారూ.. మీరు, మీ కొడుకు విద్యాశాఖ మంత్రి లోకేష్ టెన్త్ పరీక్షల నిర్వహణలో పూర్తిగా ఫెయిల్ అయ్యారు. మీ పాలనలో విద్యారంగం భ్రష్టుపట్టిపోయింది. మీ అవివేక, అనాలోచిత, పరిణితిలేని నిర్ణయాలతో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కష్టాలే ఎదురవుతున్నాయి. పదో తరగతి పరీక్ష పత్రాల మూల్యాంకనాన్ని కూడా సరిగ్గా నిర్వహించలేని దుస్థితిలో ఉన్న మీరు, మిగతా వ్యవస్థలను ఇంకా ఎంత ఘోరంగా నడుపుతున్నారో అర్థం అవుతోంది.సుమారు 6.14 లక్షల మంది రాత్రీపగలూ కష్టపడి చదివి పరీక్షలు రాస్తే, జవాబు పత్రాలను సరిగ్గా దిద్ది, పారదర్శకంగా ఫలితాలు వెల్లడించాల్సిన మీరు, ఘోరంగా విఫలమై, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను క్షోభకు గురిచేశారు. ఇప్పుడు ప్రతి స్టూడెంట్‌కూడా తన మార్కుల జాబితాపై అనుమానాలు వ్యక్తంచేసే పరిస్థితిని తీసుకు వచ్చారు. మీరు చేసిన తప్పులు కారణంగా ట్రిపుల్ ఐటీ, గురుకుల జూనియర్ కాలేజీలు సహా ఇతరత్రా అడ్మిషన్లలో విద్యార్థులు అన్యాయమైపోయిన ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి.

## బుల్లెట్లకు ఫిరంగి గుళ్లతో బదులిస్తాం

భోపాల్: ఉగ్రవాదులతో పరోక్ష యుద్ధాలు పనిచేయవు.. బుల్లెట్లకు ఫిరంగి గుళ్లతో సమాధానం చెప్పాల్సిందే అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పహల్గాం ఉగ్రదాడికి భారతదేశం ప్రతిస్పందన తర్వాత శౌర్యానికి చిహ్నంగా సిందూరం మారిందన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్’ దేశ చరిత్రలోనే అతిపెద్ద, విజయవంతమైన సైనిక చర్యగా పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ రాజధాని నగరమైన భోపాల్‌లో శనివారం ఇందౌర్ రాణి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన ‘లోక్‌మాతా దేవీ అహల్యాబాయి మహిళా సశక్తీకరణ్ మహా సమ్మేళన్’ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడారు. భారత సంస్కృతిపై దాడి జరిగినపుడు రాణి అహల్యాబాయి రక్షకురాలిగా నిలిచారని, ‘నాగరిక్ దేవోభవ’ (పౌరులే దేవుళ్లు) అనే ఆమె బాటలోనే తమ ప్రభుత్వం నడుస్తోందని చెప్పారు. 250 ఏళ్ల క్రితమే అహల్యాబాయి తన సైన్యంలో మహిళలతో ప్రత్యేకదళం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. 18వ శతాబ్దానికి చెందిన ఈ రాణి స్మారకార్థం తపాలా బిళ్ల, రూ.300 నాణేన్ని ప్రధాని విడుదల చేశారు. పహల్గాంలో భారత మహిళలకు ఉగ్రవాదులు సవాలు విసిరారని.. ఆ సవాలు ఉగ్రమూకలకు, వారి పోషకులకు మృత్యుఘోష వినిపించిందని ప్రధాని అన్నారు. పాకిస్థాన్ సేనల ఊహకు కూడా అందని విధంగా వారి ఉగ్ర స్థావరాలను మన సైన్యం ధ్వంసం చేసినట్లు తెలిపారు. నారీశక్తి గురించి మాట్లాడుతూ.. ఈసారి 75 మంది మహిళలు పార్లమెంటు సభ్యులు అయ్యారని, ఈ సంఖ్యను ఇంకా పెంచే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. రక్షణరంగంలోనూ భారత తనయల సామర్థ్యం ప్రపంచమంతా చూస్తోందన్నారు. నారీశక్తి దేశభద్రతకు కవచంగా మారిందని, ఇందుకోసం గత పదేళ్లలో తమ ప్రభుత్వం పాఠశాల నుంచి యుద్ధభూమి వరకు ఎన్నో చర్యలు చేపట్టిందని తెలిపారు.

## పదేళ్లలో సబ్‌ప్లాన్ నిధులు ఖర్చు చేయలేదు

కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. ప్రజాప్రభుత్వంలో సబ్‌ప్లాన్ నిధులను పారదర్శకంగా ఖర్చు చేస్తున్నామని చెప్పారు. గిరిజనుల అవసరాలేంటో తెలుసుకునేందుకు ఆ వర్గాలకు చెందిన నాయకులను ఒకచోట చేర్చి శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. అడవి బిడ్డలు ఆత్మగౌరవంతో జీవించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా సౌర జల గిరిజన వికాస పథకం తీసుకొచ్చిందని వెల్లడించారు. గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు నల్లమల్ల డిక్లరేషన్ తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నాటరాజన్ మాట్లాడుతూ.. గిరిజనుల చట్టాలను, హక్కులను పరిరక్షించి వారిని అన్నిరంగాల్లో ముందు వరుసలో నిలపాలన్నారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కులన్నీ పరిరక్షించినప్పుడే వారు అభివృద్ధిలో ముందుకు వెళ్తారని, దీనికోసం కాంగ్రెస్ ఎల్లప్పుడు కృషి చేస్తుందన్నారు. పోడు భూముల్లో సాగు చేసుకుని జీవనం సాగించేందుకు అడవి బిడ్డలకు ఆర్థికంగా చేయూతనందించాలనిసూచించారు. పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేషగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనుల అభివృద్ధి, వారి సంక్షేమం కోసం రూ.కోట్లాది నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నాడు ఇందిరాగాంధీ నుంచి ఇప్పటి సోనియాగాంధీ వరకు గిరిజనుల అభివృద్ధికోసం,వారిని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీట వేస్తామని తెలిపారు. రాష్ట్రంలో విలువైన ప్రభుత్వ భూములను కాపాడేందుకు భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు.

## బీజేపీతో పొత్తు ఉంటుందని ఏమార్చారు

కమలంతో పొత్తు పెట్టుకుంటామని చెప్పి వారిని కాషాయ గూటికి రాకుండా చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. బీఆర్ఎస్ అంటేనే అవినీతి పార్టీ అని, కవితను అరెస్టు చేయకుండా ఉండటానికి బీజేపీతో కలవడానికి బీఆర్ఎస్ ప్రయత్నించిందని చెప్పారు. కుటుంబ పార్టీని తాము దగ్గరకు రానివ్వలేదని తెలిపారు. శనివారం కరీంనగర్‌లో సంజయ్ విలేకరులతో మాట్లాడారు. ఈటల, హరీశ్ం భేటీ విషయం తెలియదని, ఇదంతా కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా అని తెలిపారు.కవిత విషయంలోనూ అదే డ్రామా నడుస్తోందని చెప్పారు కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నిర్మాణ దర్శకత్వంలో కవిత పాత్రధారిగా చార్‌పత్తా సినిమా నడుస్తోందన్నారు. కవిత ఎపిసోడ్‌తో ప్రజలకు మేలు జరుగుతుందా..? అని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలపై చర్చ జరగకుండా చిట్‌చాట్‌ల పేరుతో ప్రజల దృష్టిని మళ్లించే కుట్ర జరుగుతోందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ముమ్మాటికీ దేశ ద్రోహమే అని సంజయ్ అన్నారు. సైన్యం ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా, పాకిస్తాన్ ఉగ్రవాదులను పెంచి పోషించేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. బీఆర్ఎస్ అవినీతి, కాళేశ్వరం ప్రాజెక్టు, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్, ఫాంహౌస్, ఫార్ములా-ఈ రేసు కేసుల విషయంలో అరెస్టులు ఉంటాయని చెప్పి కాంగ్రెస్ మాట తప్పిందని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి బీజేపీని అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని చూస్తున్నాయని, వాళ్లెన్ని కుట్రలు చేసినా అది జరగదని చెప్పారు.

# ప్రపంచ సుందరి ‘సుచాత’



హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో శనివారం ఉత్కంఠభరితంగా ఫైనల్స్ జరిగాయి. ప్రపంచ సుందరిగా గెలిచిన థాయ్‌లాండ్ భామ ఓపల్ సుచాతకు మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా పిజ్కోవా కిరీటాన్ని అలంకరించారు. సుచాతకు రూ.8.5 కోట్ల ప్రైజ్‌మనీ అందనుంది. 21 ఏళ్ల సుచాత ఇంటర్నేషనల్ రిలేషన్స్ స్టూడెంట్, మోడల్. 2024 మిస్ యూనివర్స్ థాయ్‌లాండ్ పోటీల్లో మూడో రన్నరప్‌గా నిలిచిన ఆమెకు త్రుటిలో కిరీటం చేజారింది. ఈసారి మిస్ వరల్డ్ కిరీటాన్ని దక్కించుకున్నారు. థాయ్‌లాండ్ నుంచి మిస్ వరల్డ్ టైటిల్ గెలుచుకున్న తొలి భామగా నిలిచారు. భారత్ తరఫున పోటీల్లో పాల్గొన్న నందిని గుప్తాకు నిరాశే ఎదురైంది. టాప్-20కి ఆమె పరిమితమైంది.హైదరాబాద్ వేదికగా మూడు వారాలపాటు జరిగిన మిస్‌వరల్డ్ పోటీలు విజయవంతమయ్యాయి. రాష్ట్రంలో మొట్టమొదటిసారి జరిగిన ఈ పోటీల్లో ప్రపంచవ్యాప్తంగా 108 దేశాలకు చెందిన అందాల భామలు పాల్గొన్నారు. శనివారం నాటి ఫైనల్ పోటీలు అన్నిదేశాల సుందరీమణుల పరిచయం, ర్యాంప్‌వాక్‌తో ప్రారంభమయ్యాయి. డిజైనర్ అర్చనా కొచ్చర్ డిజైన్ చేసిన తెలంగాణ, భారతీయ సంప్రదాయ పట్టు వస్త్రాలతో ముద్దుగుమ్మలు మరింత మెరుస్తూ సభికులకు అభివాదం చేశారు. ఆ తర్వాత టాప్ 40లోకి అర్హత సాధించిన దేశాలను ఖండాల వారీగా వేదికపై ఆహ్వానించారు. అమెరికా-కరేబియన్, ఆఫ్రికా, యూరప్, ఆసియా-ఓషియానాలో ఒక్కో ఖండం నుంచి పది మందికి చోటు కల్పించారు. తర్వాత టాప్ 20, టాప్ 8ను ఎంపిక చేశారు. మిస్ వరల్డ్‌గా గెలిస్తే ఏం చేస్తారనే ఉమ్మడి ప్రశ్నను వీరిని అడిగారు. 45 సెకన్లలో అత్యుత్తమంగా సమాధానం చెప్పిన నలుగురిని ఆయా ఖండాల విజేతలుగా ఎంపిక చేశారు. వీరిలో ప్రపంచ సుందరిని తేల్చేందుకు న్యాయనిర్ణేతలు ప్రశ్నలు అడిగారు. ఇచ్చిన సమాధానాల ఆధారంగా మిస్ వరల్డ్ 2025గా థాయ్‌లాండ్ భామను ప్రకటించారు.

**న్యాయ నిర్ణేతలు వీరే**

పోటీలకు నటులు సోనూసూద్, రానా దగ్గుబాటి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, మిస్ వరల్డ్ గ్లోబల్ అంబాసిడర్ సుధారెడ్డి, మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్, మాజీ మిస్ ఇండియా నమ్రత శిరోద్కర్, మాజీ మిస్ ఇంగ్లాండ్ కెరినా టిరెల్, 72వ మిస్‌వరల్డ్ అఫిషియల్ స్టేజ్ డైరెక్టర్ డోనా వాల్ష్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. జ్యూరీ ఛైర్‌పర్సన్‌గా జూలియా మోర్లే ఉన్నారు. 2016 మిస్‌వరల్డ్ స్టెఫాని డెల్, ప్రజెంటర్ సచిన్ కుంభార్ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.

**ఫైనల్ పోటీలను తిలకిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, చిరంజీవి**

బాలీవుడ్ తారలు జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ ఖట్టర్ నృత్య ప్రదర్శనలతో అలరించారు. నాటు నాటు తెలుగు పాటకు స్టెప్పులతో ఆడిటోరియం దద్దరిల్లింది. మిస్ ఇండియా నందిని గుప్తాతో సహా మిగతా పోటీదారులు వారి స్థానాల్లోనే పాటకు తగ్గట్టుగా నృత్యాలు చేస్తూ అలరించారు. కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులతోపాటు, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దంపతులు, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రముఖ నటుడు చిరంజీవి దంపతులు, ఇతర సినీ ప్రముఖులు, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, ఎంపీలు అనిల్‌కుమార్ యాదవ్, సీఎం రమేశ్, నటి కుష్బూ, నటుడు మహేశ్‌బాబు కుమార్తె ఘట్టమనేని సితార, తదితరులు పాల్గొన్నారు.

## దేవుడు కరుణిస్తే పింఛను పెంచుతా

కరుణిస్తే భవిష్యత్తులో పింఛను మొత్తాన్ని మరింత పెంచుతామన్నారు. భర్త చనిపోయిన మహిళలకు గత ప్రభుత్వం పింఛన్లు ఇవ్వలేదని.. 71,380 మందికి ఈ నెలలో రూ.4వేల చొప్పున పంపిణీ చేస్తామన్నారు. చెయ్యేరులో ఉపాధి పనులు చేసేచోట లబ్ధిదారులకు చంద్రబాబు పింఛను అందజేశారు. వైకాపా పాలనలో కేంద్రం 94 పథకాలకు ఆర్థిక సాయం చేస్తే ఆ డబ్బును వారు ఇతర అవసరాలకు మళ్లించడం వల్ల రాష్ట్రాన్ని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టే పరిస్థితికి తీసుకొచ్చారని చంద్రబాబు అన్నారు. తాము వచ్చాక రాష్ట్రవాటా చెల్లించి 74 పథకాలను పునరుద్ధరించామని చెప్పారు. గతంలో ఉద్యోగుల పీఎఫ్ వాడేశారని.. రూ.7,500 కోట్లు తిరిగి వారికి చెల్లించామన్నారు. సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం అమలుచేస్తుందని చంద్రబాబు తెలిపారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలుచేస్తామని, పాఠశాలలు తెరిచేలోగా ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేల చొప్పున తల్లికి వందనం.. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామన్నారు. ఈ ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేయాలని కొందరు కుయుక్తులు పన్నుతున్నారని పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలో పాస్టర్ మరణిస్తే, ఎవరో చంపారని బురదజల్లాలని ప్రయత్నించారన్నారు. తనది డేగకన్ను అని.. ఎవరు తప్పు చేసినా టెక్నాలజీతో కనిపెడతానన్నారు. భర్త క్యాన్సర్‌తో మృతి చెందడంతో ముగ్గురు పిల్లలతో జీవన పోరాటం చేస్తున్న మడికి లక్ష్మి, ఆమె కుమార్తెలతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు.. చిత్రంలో ఆ కుటుంబాన్ని దత్తత తీసుకున్న పీ4 మార్గదర్శి నాగేంద్రరావు తదితరులు

**గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తాం**

అన్ని ఆసుపత్రుల్లోని రోగుల వివరాలు సేకరించి ఏఐతో ఇంటిగ్రేట్ చేస్తామని సీఎం అన్నారు. వ్యాధులు రాకుండా, వచ్చిన తర్వాత ఏం చేయాలనే అంశంపై గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తామని.. కుప్పంలో ఓ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టామన్నారు. ఆరు నెలల్లో ఆ జిల్లాలో, రెండేళ్లలో రాష్ట్రంలో పూర్తిచేస్తామన్నారు.

**కోనసీమ కంటే.. అనంతపురం మెరుగు**

‘ఒకప్పుడు కోనసీమలో జీడీపీ మెరుగ్గా ఉంటే.. కరవు జిల్లా అనంతపురం వెనుకబడి ఉండేది. ఇప్పుడు కోనసీమ వెనుకంజలో ఉంటే, అనంతపురం భాగ్యనగర జిల్లాగా మారుతోంది’ అని సీఎం అన్నారు. గృహనిర్మాణాల గణాంకాలు తప్పులతడకగా ఇవ్వడంతో కలెక్టర్ మహేష్‌కుమార్‌ను సీఎం సున్నితంగా హెచ్చరించారు. జూన్ 12 నుంచి పాలనలో గేర్ మారుస్తానని స్పష్టం చేశారు. ఇటీవల గోదావరిలో స్నానానికి దిగి 8 మంది పిల్లలు మృత్యువాతపడగా వారి కుటుంబాలకు రూ.2లక్షల చొప్పున ఆర్థికసాయం మంజూరు చేశారు.

## ప్రతినెలా 1 నుంచి 15 వరకు సరుకుల పంపిణీ



ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు తెరిచి ఉంటాయని పవన్ వివరించారు. గత ప్రభుత్వం పేదలకు రేషన్ సరుకులు అందించే చౌకధరల దుకాణాలను మూసివేసిందని పవన్ విమర్శించారు. “ఇంటింటికీ సరుకులు అందిస్తామని చెప్పి, రూ.1,600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేశారు. అయితే, ఇంటింటికీ ఇవ్వడం మానేసి, నెలలో ఒకటి రెండు రోజులు మాత్రమే ప్రధాన కూడళ్లలో వాహనాలు నిలిపి సరుకులు పంపిణీ చేయడంతో ఎంతో మంది పేదలు ఇబ్బందులు పడ్డారు” అని ఆయన అన్నారు. రేషన్ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకోవాల్సి వచ్చిందని, చిరుద్యోగాలు చేసుకునేవారు సెలవులు పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన రేషన్ బియ్యం, ఇతర సరుకులను అక్రమంగా తరలిస్తున్న విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరిపిందని పవన్ తెలిపారు. ఈ విచారణలో భాగంగా వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని కాకినాడ, విశాఖపట్నం ఓడరేవుల్లో పట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఇటువంటి అక్రమాలను అరికట్టేందుకే, తిరిగి చౌకధరల దుకాణాల ద్వారానే పేదలకు నిత్యావసరాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన స్పష్టం చేశారు.దఈ కొత్త విధానంలో భాగంగా, దివ్యాంగులు మరియు 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు వారి ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందించే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పేద ప్రజలకు సక్రమంగా, సకాలంలో నిత్యావసరాలు అందేలా చూడటమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన పునరుద్ఘాటించారు.

## ఆయనపై ఈగ వాలినా ఊరుకోం

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. తెలంగాణ జాతిపిత అని, ఆయనకు నోటీసులు ఇవ్వడమంటే యావత్తు తెలంగాణకు నోటీసులిచ్చినట్లేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. అయితే.. తెలంగాణ జాగృతి మరో కన్ను అని తెలిపారు. కాళేశ్వరం కమిషన్ కేసీ ఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఈ నెల 4న ఇందిరా పార్కు వద్ద మహాధర్నా చేపడుతున్నట్లు ప్రకటిం చారు. శనివారం బంజారాహిల్స్‌లోని తన నివాసం సమీపంలో తెలంగాణ జాగృతి నూతన కార్యాలయాన్ని కవిత ప్రారంభించారు. కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించిన అనంతరం బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గోదావరి జలాల్లో 200 టీఎంసీల హక్కు తెలంగాణకు ఉండాలని కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని తెలిపారు. “కాళేశ్వరం ద్వారా ఏటా 20 లక్షల ఎకరాలకు నీళ్లు అందించినందుకు కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారా? కోటి ఎకరాల మాగాణంగా తెలంగాణను చేసిందుకు నోటీసులు ఇచ్చారా ? రైతు బీమా, రైతు బంధు పథకాలను ప్రవేశపెట్టినందుకు ఇచ్చారా? తెలంగాణ ప్రజలకు మేలు చేసినందుకు ఇచ్చారా? అది కాళేశ్వరం కమిషనా? లేక కాంగ్రెస్ కమిషనా?”అని కవిత ధ్వజమెత్తారు. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం పట్ల ప్రతి తెలంగాణ బిడ్డ బాధపడుతున్నారని అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్టు నిర్మించి తెలంగాణ నీళ్లను తరలించుకుపోతుంటే సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడని పరిస్థితి ఏర్పడిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం అంత బలహీనంగా ఎందుకున్నారని, పక్క రాష్ట్రాల ప్రయోజనాల కోసం ఎందుకు పనిచేస్తున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు నదుల అనుసంధానాన్ని తుపాకులగూడెం నుంచి చేపట్టేలా ప్రతిపాదించారని, కానీ.. ఆనాడు కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోకుండా ఇచ్ఛంపల్లి నుంచి చేపడతామని చెప్పిందని అన్నారు. కానీ, ఇప్పుడు పోలవరం నుంచి 200 టీఎంసీల గోదావరి నీళ్లను తరలించే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. జూన్ 2 నాడు సీఎం రేవంత్‌రెడ్డి ఈ అంశంపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కనీసం జై తెలంగాణ అనకపోవడం మన ఖర్మ అని, తెలంగాణ గ్రహచారం బాగాలేక రాష్ట్రానికి రేవంత్‌రెడ్డి సీఎం అయ్యారని కవిత వ్యాఖ్యానించారు. జై తెలంగాణ అనని వారికి, అమరవీరులకు నివాళులర్పించని వారికి సీఎం కుర్చీలో కూర్చొనే అర్హత లేదన్నారు. ఇప్పటికైనా రేవంత్ జై తెలంగాణ అనాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పిడికిలెత్తి బయటికి వస్తేనే తెలంగాణ వచ్చిందని, దానివల్లే ఇవాళ అధికారంలో ఉన్నామన్న విషయాన్ని వారు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఆ విషయాన్ని మరిచిపోయి కేసీఆర్‌కు నోటీసులివ్వడం దారుణమన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో 100 రోజుల కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి: మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్

**జమ్మికుంట మే 30 (వాయిస్‌టుడే):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 2 తెలంగాణ ఆవి ర్భావ దినోత్సవం నుండి 100 రోజుల వరకు ఏర్పాటు చేసిన ప్రతి కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, సంఘ సభ్యులు విధిగా కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ పతాక ఆవిష్కరణ మొదలుకొని సెప్టెంబర్ 9వ తేదీ వరకు కార్యక్రమాలు ఉన్నాయన్నారు. ప్రతి కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితో పాటు మెప్మా సిబ్బంది, సంఘ సభ్యులు పలు కార్యక్రమాలలో హాజరు కావాలని ఆయన తెలిపారు. వార్డులలో డ్రైన్, నాళాలు గుర్తించాలని, చెత్త సేకరణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. చెత్త సేకరణ కార్యక్రమలపై వార్డులలో ప్రజలకు మరొక్కసారి అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు మరింత చేరువ కావడానికి సోషల్ మీడియాలతో ప్రచారం చేయాలని, చెత్త సేకరణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావడానికి, పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పారిశుధ్య కార్మికులతో పాటు సంఘ సభ్యులు ర్యాలీలో ప్రతి సంఘం నుండి పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ నరేష్, వికాస్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణి, టిపిబిఒ దీపిక, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ శ్రీకాంత్, మెప్మా సి. ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, సిబ్బంది రాజేందర్, కుమార్, ఉస్మాన్ పాషా, సంతోష్, లతో పాటు పలువురు పాల్గొన్నారు.




# వాకింగ్ ట్రాక్ పనులను ప్రారంభించిన ప్రణవ్..

**హుజురాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం.**

**ఏళ్ళుగా పరిష్కారం కానీ పనులకు మోక్షం.**

**సంతోషం వ్యక్తం చేసిన వాకర్స్.**

**ఓట్ల రాజకీయం కోసం దళితులను వాడుకున్నారు.**

**దళిత బంధు నిధులను అడ్డుకున్నది కౌశిక్ రెడ్డే..**



హుజురాబాద్ మే 30 (వాయిస్ టుడే): హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, పదవి ఉన్నా లేకపోయినా రాజకీయాల కంటే హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికే విలువ ఇస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని హైస్కూల్ మైదానంలో వాకింగ్ చేసే వాకర్స్ కి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు పది లక్షల విలువ చేసే వాకింగ్ ట్రాక్ ,గేట్ పనులను ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూస్తున్న పనులకు మోక్షం లభించిందని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మరోసారి రుజువు అయిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి మరియు జిల్లాకు సంబంధించిన మంత్రుల సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని,10నెలల క్రితం ఇక్కడికి వచ్చినప్పుడు ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు ప్రారంభించామని,రాజకీయాలకు అతీతంగా హుజురాబాద్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

**దళిత ద్రోహి కౌశిక్ రెడ్డి..ప్రణవ్**

దళిత బంధు విషయంలో మొసలి కన్నీరు కారుస్తున్న కౌశిక్ రెడ్డి దళిత ద్రోహి అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు. గతంలో చెప్పినట్టుగా చంపినోడే సంతాపం తెలిపినట్టు దళిత బంధు నిధులను అడ్డుకున్నది కౌశిక్ రెడ్డే అని,ఓట్ల కోసం తప్ప దళితుల అభ్యున్నతికి ఏ రోజు పాటు పడలేదని అన్నారు.కౌశిక్ రెడ్డి విషయంలో ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారని తను సోషల్ మీడియాలో రీల్స్ చేసుకునే ఎమ్మెల్యే తప్ప ప్రజలు కష్టాలు తీర్చే ఎమ్మెల్యే కాదని అన్నారు.దళితుల పట్ల నిజమైన ప్రేమ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని అన్నారు.దళిత బంధు పథకం విషయంలో లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిధుల ప్రక్రియ ప్రారంభం ఆయిందని,ఎలాంటి కమీషన్ లకు తావు లేకుండా పకడ్బందీగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం అందజేస్తామని అన్నారు.

**అభివృద్ధి పథకాలే మాకు శ్రీరామ రక్ష..**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు లాంటి ప్రభుత్వ పథకాలే మాకు రక్షగా ఉంటాయని ప్రణవ్ అన్నారు. చిల్లర ఆరోపణలు చేసే ముందు నియోజక వర్గంలో ఒక్క ఇల్లు అయినా పేదలకు ఇచ్చారా అని ప్రశ్నించారు.ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ప్రభుత్వం ప్రవేశ పెట్టే పథకాలు ప్రజలకు అందేలాగ నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వాకింగ్ అసోసియేషన్ అధ్యక్షులు,మాజీ అధ్యక్షులు,వాకర్స్,వ్యవసాయ మార్కెట్ చైర్మెన్,హనుమాన్ దేవాలయ చైర్మెన్,కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాలు,పార్టీ సీనియర్ నాయకులు,ఎస్సీ,ఎస్టీ,బీసీ సెల్ అధ్యక్షులు, మైనారిటీ,సేవాదళ్ సెల్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తప్పిపోయిన పాపను తల్లితండ్రులకు అప్పగించిన వన్ టౌన్ పోలీసులు!

**పెద్దపల్లి జిల్లా:మే. 31 (వాయిస్ టుడే) గోదావరిఖని:** పట్టణంలోని గాంధీ చౌరస్తాలో తప్పిపోయిన 5 సంవత్సరాల ఓ పాపను గోదావరిఖని వన్ టౌన్ బ్లూ క్లోట్స్ పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ రోజు శనివారం మధ్యాహ్నం 12 గంటలకు తప్పిపోయిన పాప సమాచారాన్ని ఆ ప్రాంతంలో ఉన్న కొంతమంది బ్లూ క్లోట్స్ సిబ్బంది కి సమాచారం అందించగా బ్లూ క్లోట్స్ సిబ్బంది వెంటనే స్పందించి చిన్న పాప తల్లితండ్రుల వివరాలు గుర్తించడం కోసం ఫోటో ను సోషల్ మీడియా వాట్సాప్ గ్రూపుల్లో అప్లోడ్ చేయగా పాప బ్లూ క్లోట్స్ పోలీస్ సిబ్బంది వద్ద ఉన్నదనే సమాచారం తో పాప తల్లితండ్రులు పోలీస్ సిబ్బంది ని సంప్రదించగా పాపని తల్లితండ్రులకు అప్పగించడం జరిగింది. పాప ఎలా తప్పోయింది అని తెలుసుకొనగా పాప తల్లితండ్రులు లక్ష్మి నగర్ లో షాపింగ్ నిమిత్తం రాగా వారి వద్ద నుండి ఆడుకుంటూ పాప లక్ష్మి నగర్ నుండి గాంధీ చౌక్ వైపు దారి మరిచిపోయి రావడం జరిగింది. తప్పిపోయిన ఆ చిన్నారిని తల్లితండ్రులకు అప్పగించిన బ్లూ క్లోట్స్ సిబ్బంది తిరుపతి, నవీన్ లను 1టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. తమ పాప ను అప్పగించిన 1 టౌన్ పోలీసులకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.





## చిన్న నాటి నుండే పిల్లలకు నైతిక విలువలు నేర్పాలి: ముఫ్తీ యాకుబ్ సాబ్

ఖమ్మం , మే 31 ( వాయిస్‌టుడే) : తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇచ్చే అత్యుత్తమ ఆస్తి చక్కని చదువు సంస్కారాలే అని మౌలానా ముఫ్తీ యాకుబ్ అన్నారు. రామవరం జామా మసీదు లో నెల రోజుల పాటు జరిగిన వేసవి శిక్షణా తరగతుల చివరి రోజు ఆయన ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ పిల్లలకు చిన్నప్పటి నుంచే మంచి మానవతా విలువలు, పెద్దల పట్ల గౌరవం కలిగి జీవించే లా శిక్షణ ఇవ్వాలి అని ఇస్లాం బోధిస్తుంది అని, ప్రాపంచిక విద్యతో పాటు ధార్మిక విద్య కూడా నేర్పాలి అని అన్నారు. మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ నిజమైన జ్ఞానం మనిషిని మంచి మనిషిగా సత్ సమాజ నిర్మాణానికి అవసరమైన ఉత్తమ భావి పౌరులుగా తీర్చిదిద్దుతుంది అని మసీదు కమిటీ వారు పిల్లల వేసవి సెలవులు సద్వినియోగం చేసుకునేలా ఈ శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మసీదు అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్, శిక్షణ శిబిరం పరీవేక్షకుడు మౌలానా ఇస్మాయిల్ సాబ్ మాట్లాడుతూ , రామవరం ప్రజల సహాయసహకారాలతో ఈ నెల రోజుల శిక్షణ శిబిరం నిర్వహించామని, పిల్లలో క్రమశిక్షణ, సమాజం పట్ల అవగాహన కలిగి ఉండేలా శిక్షణ ఇవ్వడం లో సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పిల్లలు వారి తల్లిదండ్రులు , మౌలానా రఫీ, అహ్మద్ సాబ్, జమాతే ఇస్లామి హింద్ రామవరం శాఖా అధ్యక్షుడు మాజీద్ రబ్బానీ, సీనీయర్ నాయకులు గౌస్ బాయ్, జానీ, రసూల్, హాజీ షోఖత్, ముజాహిద్, కరీం, అఫ్జల్, అస్లం, జావీద్, నజీర్, ఫయాజ్ మాస్తాన్. తదితరులు పాల్గొన్నారు.



## హై లెవెల్ వంతెన పనులు ప్రారంభించిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి సంజయ్ , చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మే 31 :** బోయినపల్లి మండలం వెంకట్రావు పల్లి నుంచి జగ్గారావు పల్లి వెళ్లే దారిలో హై లెవెల్ వంతెన నిర్మాణానికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి శనివారం పనులు ప్రారంభించారు. పి ఎం జి ఎస్ వై పథకంలో భాగంగా ఇప్పటికే రహదారి నిర్మించగా ఉపకాలవ సమీపంలో వంతెన లేకపోవడంతో వాహనదారులకు రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి ఈ మేరకు పి ఎం జి ఎస్ వై పథకంలో రూ 3.5 కోట్లు మంజూరు కావడంతో పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, సింగిల్ విండో చైర్మన్ జోగినపల్లి వెంకట రామారావు, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, పి ఆర్ డి ఈ విష్ణువర్ధన్, ఎంపీడీవో జయశీల, ఏ ఈ సాయి తేజ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణారెడ్డి బ్లాక్ అద్యక్షుడు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి నాయకులు ఏనుగుల కనకయ్య సంబాలక్ష్మీరాజం , బిజెపి మండల అధ్యక్షులు పరశురాం, నాయకులు గుడి రవీందర్ రెడ్డి, నల్లమోహన్, ఉదారి నరసింహ చారి, జంగం అంజయ్య,తదితరులు పాల్గొన్నారు



## కేంద్రమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు

**జమ్మికుంట మే 30 (వాయిస్‌టుడే):** కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ వివాహ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ లోని ఆయన ఇంటి వద్ద జమ్మికుంట బీజేపీ నాయకులు కలిసి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అనంతరం బీజేపీ నాయకులు హుజూరాబాద్ నియోజకవర్గంలోని పలు సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకుపోవడంతో మంత్రి సానుకూలంగా స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారని బీజేపీ నాయకులు తెలిపారు. మంత్రి ని కలిసిన వారిలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి,బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి దండు కొమురయ్య, బిజెపి సీనియర్ నాయకులు జీడి మల్లేష్, బిజెపి నాయకులు మొడెం రాజు, బూరుగుపల్లి రామ్, పొడేటి అనిల్ ఉన్నారు.




## స్వర్ణామృత ప్రాశన ఔషధ పంపిణీ కార్యక్రమానికి విశేష స్పందన

**జమ్మికుంట మే 30 (వాయిస్‌టుడే):** త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి మంగళ శాసనాలతో సమాజసేవలో భాగంగా వికాస తరంగిణి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో స్వర్ణామృత ప్రాశన కార్యక్రమం నిర్వహించి, మొదటి విడత ఔషధం 6 నెలల వయసు నుండి 16 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న 260 పిల్లలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున ఉదయం 7-00 గంటలకు నుండి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం జమ్మికుంట లో స్వర్ణామృత ప్రాశన ఔషధం ను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఔషధం ద్వారా పిల్లలకు రోగనిరోధక శక్తిని, జీర్ణక్రియను, మేధస్సును, జ్ఞాపక శక్తిని, మాటలు సరిగా రావడానికి తోడ్పడుతుంది, కోపాన్ని తగ్గిస్తుంది, కావున జమ్మికుంట చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ఉన్న చిన్న పిల్లల తల్లితండ్రులకు ఈ సదవకాశాన్ని వినియోగించగలరని జమ్మికుంట వికాస తరంగిణి శాఖ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వికాస తరంగిణి జిల్లా అధ్యక్షులు గౌతంరావు, ఆలయ చైర్మన్ ముక్క జితేందర్ గుప్తా,డింగరి హరికృష్ణమాచార్యులు, పుల్లూరి ప్రభాకరరావు, బచ్చు వీరలింగం, ముక్క శివకుమార్, రిటైర్డ్ సి. హెచ్.ఓ. రెడ్డి శంకర్ రెడ్డి, డాక్టర్ సురేష్ బాబు, అంతం రాజిరెడ్డి, పుల్లూరు శ్రీనివాస్, వెంకన్న, రవీందర్, ముస్కే వీరరాజు, తదితరులు పాల్గొన్నారు.




## ఇద్దరు సింగరేణి మాజీ ఉద్యోగులు మెడికల్ కాలేజీకి శరీర దానం!

**పెద్దపల్లి జిల్లా: మే 31. ( వాయిస్ టుడే) గోదావరిఖని :** సింగరేణి రిటైర్డ్ మైనింగ్ సర్ధార్ మంతెన రాజలింగయ్య, సింగరేణి డిస్మిస్ కార్మికుడు నూకల గట్టయ్య ఇద్దరు మరణానంతరం వారి శరీరాలను మెడికల్ కాలేజీకి దానం చేస్తామని అంగీకారాన్ని శనివారం ప్రకటించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం గోదావరిఖని గాంధీ చౌక్ చౌరస్తా సమీపంలోని సీఐటీయూ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీకి దేహాదానం చేయడానికి ముందుకు వచ్చిన ఇద్దరినీ, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభినందించారు. వీరికి సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రాలను సీఐటీయూ అర్జీ -1 బ్రాంచ్ అధ్యక్షుడు ఆరేపెల్లి రాజమౌళి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం సీఐటీయూ అర్జీ -1 బ్రాంచ్ అధ్యక్షుడు ఆరేపెల్లి రాజమౌళి, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి, జాతీయ ప్రచార కార్యదర్శి కే. ఎస్.వాసు, మగువ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షురాలు, అనుదీప్ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శశికళ మాట్లాడారు. వైద్య విద్యార్థుల పరిశోధన కోసం తన దేహాలను దానం చేస్తామని మంతెన రాజలింగయ్య, నూకల గట్టయ్య ముందుకు రావడం స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి ఒక్కరు మూఢనమ్మకాలను వీడి మరణానంతరం నేత్ర, అవయవ, శరీర దానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకున్న వీరిద్దరిని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, అర్జీ-1 కార్యదర్శి మెండ శ్రీనివాస్, ప్రతినిధులు తోట నరహరి, అసరి మహేష్, ఎస్.కే.గౌస్, వేణుగోపాల్ రెడ్డి తోపాటు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, పట్టణ కార్యదర్శి బోళ్ల చంద్రశేఖర్ తదితరులు అభినందించారు.



## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

**ముదిగొండ మండలం మే 31 వాయిస్ టుడే :** ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో రాష్ట్ర రెవిన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘు రాంరెడ్డి సిఫారసు మేరకు వచ్చిన 15,000/- రూపాయల సీఎం సహాయ నిధి చెక్కును తెరగొర్ల సీతకు న్యూ లక్ష్మీపురం మాజీ సర్పంచ్ వాకదాని కన్నయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు పల్లెపొంగు రమేష్ మరియు కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు మైసయ్య, ఖాసిం బాబు,సయ్యద్ రఫీ, మార్తి వీరయ్య,కొట్టే శ్రీను,పూజల యాదగిరి,ఎర్రగడ్డ బాబు,రాములు, బట్టు బసవయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాణి అహల్య భాయి జయంతి కార్యక్రమం

**వరంగల్ (వాయిస్టుడే) మే 31 :** రాణి అహల్య బాయి జయంతి కార్యక్రమన్ని శనివారం నాడు బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేర ఉత్సవాల జిల్లా కన్వీనర్ చిలువేరు రాజేందర్ ఆధ్వర్యంలో రాణి అహల్యాబాయి హెూల్కర్ 300, వ జయంతి నీ అండర్ రైల్వే గేట్ కరీమబాద్ ఎస్ ఆర్ ఆర్ తోట కనకదుర్గా దేవస్థానం లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ.సతీష్ హాజరైనారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి అయన మాట్లాడుతూ తరతరాలకు స్ఫూర్తి ప్రదాత,లోకమాత రాణి అహల్యాబాయి హెూల్కర్ గారినీ స్మరించుకుంటూ వారి ఔనత్యం గురించి కొనియాడారు. ప్రత్యేకిం చి హిందూ ధర్మ సంరక్షకురాలిగా ఆమె స్మరింపబడుతున్నదనీ,దేశంలో రామేశ్వరం నుండి శ్రీనగర్ వరకు,కాశీ నుండి సోమనాథ్ వరకూ ఆమె పునర్నిర్మించి, పునరుద్ధరించిన ఎన్నో దేవాలయాలు,వాటికి అనుబంధంగా ఉన్న ధర్మసత్రాల రూపంలో ఆమె విడిచివెళ్లిన వారసత్వ సంపద మనకు కనబడుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ కాసు. శిల్ప, నియోజవర్గ కన్వీనర్ కర్నె.రవీందర్, గోకికర్.అనీల్,బైరీ. మురళీకృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం.హరి శంకర్,జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల.దీన్ దయాల్, కనుకుంట్ల. రంజిత్, ముంద్రాతి. వెంకటేశ్వర్లు, బైరీ.శ్యామ్,గౌడ.సదానందం, బైరీ.నాగరాజు, కొత్తపల్లి.రాజేష్, ఇనుముల.అరుణ్, ఇనుముల.అజయ్,బండి సుజాత,మంతెన అపర్ణ, మార్తా ఉషారాణి, ఐతం.స్వరూప, తోటకూరి.రాజేశ్వరి, పిన్నా.నిహారిక, కందకట్ల. మల్లిఖార్జున్,వంగ.సంపత్ మరియు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు



## గన్నవరంలో ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ జన్మదిన వేడుకలు

**(కృష్ణా జిల్లా ప్రతినిధి)గన్నవరం :** సినిమా రంగంలోనే సూపర్ స్టార్ కృష్ణ కు ప్రత్యేక గుర్తింపు దక్కిందని కృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకులు ఎంవి గిరి,ఏవి రావు లు అన్నారు.గన్నవరం లోని బాలుర హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో సినీ హీరో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య పాల్గొని కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ అభిమానుల క్రీడాకారులను,అభిమానుల చిత్ర రంగంలో ఉన్న వారిని గుర్తు పెట్టుకుని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని అన్నారు. ప్రముఖ న్యాయవాది తిరివీధి వెంకయ్య మాట్లాడుతూ ప్రజలకు ఒక సందేశాన్ని అందించే కృష్ణ ద్వారా వచ్చాయని అన్నారు..అనంతరం చర్మ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. నాయకులు నాయకులు నిడమర్తి నాగేశ్వరరావు, ప్రముఖ డాక్యుమెంటరీ రైటర్ కెవిఆర్ కిషోర్,కుంట ముక్కల రాజేష్, ఇందుపల్లి శోభనాద్రి, మాజీ పోలీస్ అధికారి వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్ నిర్మూలన సామాజిక బాధ్యత: ఎస్పి

**సూర్యాపేట, మే31 (వాయిస్ టుడే ప్రతినిధి) :** జిల్లా పోలీసు కార్యాలయం నందు జరిగిన కార్యక్రమం నందు డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన పోస్టర్ ను జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో డ్రగ్స్, గంజాయి అనేవి వినాశకాలు, ఇవి యువత జీవితాలను నాశనం చేస్తున్నాయి అన్నారు. మన సమాజం నుండి వీటిని నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపై ఉన్నది అన్నారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ DSP ప్రసన్న కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, CCS ఇన్స్పెక్టర్ శివ కుమార్, IT కోర్ RSI రాజశేఖర్, సిబ్బంది ఉన్నారు.

# గంజాయి మాదకద్రవ్యాలు వాడటం చట్టరీత్యా నేరం

## యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దు: ఎక్సైజ్ సీఐ రామ్మూర్తి



**ఖమ్మం, మే 31 ( వాయిస్ టుడే) :** యువత చదువుని నిర్లక్ష్యం చేస్తూ డ్రగ్స్ కు ఆకర్షితులై వారి జీవితాలను నాశనం చేసుకుంటూ భావి భవిష్యత్తును కోల్పోతున్నారని గంజాయి మాదకద్రవ్యాలు వాడటం తయారు చేయటం కొనటం అమ్మటం చట్టరీత్యా నేరమని జరిమానాలతో పాటు జైలు జీవితం అనుభవించాల్సి వస్తుందని ఎక్సైజ్ రామ్మూర్తి, సూచించారు. చెడు వ్యసనాలు వద్దు - పోరాటాలే ముద్దు అంటూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఈనెల 30వ తారీకు నుండి జూన్ 10 వరకు నిర్వహించే యువ చైతన్య సైకిల్ యాత్ర మధిర చేరుకొని హరిజనవాడలో అవగాహన నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ కు అలవాటు పడిన కొంతమంది యువత పట్టుబడి చిన్న వయసులో కోర్టుకు వస్తున్నారని ఒక్కసారి వారికి శిక్ష పడితే వారి జీవితాలు నాశనం చేసుకుంటూ ఎందుకు పనికి రాకుండా పోతున్నారని అన్నారు. డ్రగ్స్ తదితర వాటిని అరికట్టడం కోసం ఎన్నో చట్టాలు వస్తున్నా యువత చెడు దారిలో పయనిస్తూ చెడిపోతున్నారని అన్నారు. 2004లో ఇటు వంటివి వేల కేసులు వచ్చాయని వందల కోట్ల రూపాయలు జరిమానాలు విధించాల్సి వచ్చింది అన్నారు. మాదక ద్రవ్యాలకు యువత బానిసలై పోతున్నారని వారిని వాటి నుండి రక్షించడం కోసం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యువ చైతన్య సైకిల్ యాత్ర ద్వారా జిల్లా యావత్తు ప్రచారం చేయటం మంచి ప్రోగ్రామ్ అని సైకిల్ యాత్ర ద్వారా యువత ను చైతన్య పరుస్తూ నష్ట నివారణ కోసం మీరు చేస్తున్న ప్రయత్నం అభినందించవలసిన పని అని కితాబు నిచ్చారు. ఆన్ లైన్ గేమ్స్ క్రికెట్ బెట్టింగులు యాప్స్ వలన ఆగమైపోతున్నారని సెలబ్రిటీలు యాడ్స్ ఇవ్వటం యువత వాటికి ఆకర్షితులై నష్టపోతున్నారని అన్నారు. ఈ మధ్య కాలంలో సెలబ్రిటీల పైన కేసులు నమోదు అవుతున్నాయని జైలు జీవిత%శీ% అనుభవిస్తున్నారని డ్రగ్స్ కేసులో పట్టుబడితే పది సంవత్సరాల నుండి 20 సంవత్సరాల వరకు జైలు జీవితం తప్పదని అన్నారు. ఎంతో భవిష్యత్తు కలిగిన యువత దురాలవాట్లకు బానిసలై వాళ్ళు ఏం చేస్తున్నారో వాళ్లకు తెలియటం లేదని వాళ్ళు కోరుకుంది దక్కకపోతే రక్తసంబంధీకుల పైన తిరగబడుతూ అఘా త్యాలకు పాల్పడుతున్నారని అన్నారు. డ్రగ్స్ అనేది యువత ఫ్యాషన్ గా భావిస్తున్నారని చదువుకోటానికి జ్ఞాపకాశక్తి ఉండటం కోసం డ్రగ్స్ వాడుతున్నారని వీటివలన వారి బ్రతుకులతో పాటు కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమై పోతుందని గ్రహించలేకపోతున్నారని తెలిపారు. ఈ ప్రచార యాత్ర ద్వారా ప్రజలను చైతన్య పరిస్తే కొంతమంది అయినా మారటానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై ఆర్ రమేష్ మాట్లాడుతూ డ్రగ్స్ నివారణ కోసం డి వై ఎఫ్ ఐ యూత్ చేపట్టిన యువ చైతన్య సైకిల్ ప్రచార యాత్ర చాలా మంచి కార్యక్రమం అన్నారు. డ్రగ్స్ కు బానిసలై యువత దొంగతనాలకు పాల్పడుతున్నారని తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తుపై ఎన్నో కలలు కంటున్నారని వారి కలలను నిరాశ పరుస్తున్నారని బిడ్డలు చెడు వ్యసనాలకు బానిసలైపోయారని, పరిస్థితులను తట్టుకోలేక చాలామంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని అన్నారు. ఎన్ డి పి ఎస్ యాక్ట్ 1914 నవంబర్ లో వచ్చిందన్నారు. విదేశాల నుండి వచ్చిన సంస్కృతిని యువత ఆచరిస్తున్నారని మంచి చదువులు చదువుకొని వారి జీవితాలకు బంగారు బాట వేసుకోవాల్సిన యువత ఈ మహమ్మారి డ్రగ్స్ కు అలవాటై చెడిపోతున్నారని అన్నారు. చదువుకొని ఉద్యోగాల వైపు కాకుండా వేరే వేరే మార్గాల వైపు పయనిస్తున్నారని నేడు ప్రారంభింపబడిన యువ చైతన్య సైకిల్ యాత్ర జిల్లా వ్యాప్తంగా ప్రచారం నిర్వహించి యువత ఆలోచన విధానాల మార్పు కోసం చేసే ప్రయత్నం చాలా మంచిదని హర్షించదగినదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, జిల్లా కార్యదర్శి బషీరుద్దీన్, రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్, ఎక్సైస్ఏ రామ్మూర్తి, రిటైర్డ్ డిఎంహెచ్వో కొండలరావు, మల్లారం మాజీ సర్పంచ్ ఉపేందర్ రావ్, డివిజన్ కార్యదర్శి గోపాల్ రావు, పడకండి మురళి, సైదులు, రామ నరసయ్య, ఫణింద్ర కుమారి,పెంటి వెంకట్రావు, టీఎస్ యుటిఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ విధానాలకు తలొగ్గిన ప్రధాని మోడీ

**కనీస మద్దతు ధరల పెంపుపై మోడీ చర్యలు సిగ్గుచేటు.**

**దుమ్ముగూడెం ప్రాజెక్టు సాధనకు సిపిఐ(ఎం) పాదయాత్ర.**

**వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలి.**

**స్వామినాథన్ సిఫారసులకు అనుగుణంగా రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి. దుమ్ముగూడెం నీటిని పాలేరులో కలపాలి.**

**పెరిగిన ధరలు రైతులకు సరిపోవు.**

**రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్.**




**ముదిగొండ మండలం మే 31 వాయిస్ టుడే :** అమెరికా అధ్యక్షులు ట్రంప్ విధానాలకు తలొగ్గి దేశ ప్రధాని మోడీ పాలన చేయటం సిగ్గుమాలిన చర్యని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ఆక్షేపించారు.రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో,ఆసంఘం మండల అధ్యక్షులు కందుల భాస్కరరావు అధ్యక్షతన ముదిగొండలో శనివారం రైతు సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.భారతదేశ జనాభా 140 కోట్లు ఉండగా,దేశ ప్రజల అవసరాలకు అనుగుణంగా మోడీ పరిపాలన లేదన్నారు.వ్యవసాయ రంగాన్ని అధోగతి పాలు చేసి,కార్పోటీకరణ పేరుతో సంపన్న వర్గాలకు దోచి పెట్టేందుకు ప్రధాని మోడీ ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారన్నారు.ఈ దేశ ప్రజల ఓట్లతో గెలిచిన మోడీ ఇతర దేశాల సంక్షేమం కోసం సాష్టాంగ పడి దేశ భవిష్యత్తును తాకట్టు పెడుతున్నారని బొంతు రాంబాబు విమర్శించారు.దేశభక్తులను శిక్షిస్తూ, దేశద్రోహులకు మోడీ కొమ్ము కాస్తున్నారని ఆయన మోడీ విధానాలపై మండిపడ్డారు.వ్యవసాయ రంగాన్ని కార్పోటీకరణ చేస్తున్న మోడీ చర్యలను ఎండగట్టేందు రైతులు సంఘటితంగా ఉద్యమించి, వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలన్నారు. రైతులు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని జరిగే పోరాటాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.జిల్లాలో దుమ్ముగూడెం ప్రాజెక్టు సాధన కోసం సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం పాదయాత్ర చేసిన విషయాన్ని బొంతు రాంబాబు గుర్తు చేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో దుమ్ముగూడెం ప్రాజెక్టును పాలేరు జలాశయంకు అనుసంధానం చేస్తే 7 లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయని సిపిఐ(ఎం) చెప్పిందన్నారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి రాజీవ్ సాగర్,ఇందిరా కెనాల్ పేరుతో శంకుస్థాపన చేసి 22 సంవత్సరాలు అయిందన్నారు.2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడి,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అప్పట్లో జిల్లాలో పర్యటించి దుమ్ముగూడెం ప్రాజెక్టు పెట్టిన ఢిల్లీ వారు పేర్లు మనకెందుకులే అని,పేరు మారుస్తూ సీతారాం ప్రాజెక్టు అని పేరు పెట్టి ప్రాజెక్టును పూర్తి చేయకుండా పది సంవత్సరాలు కాలయాపన చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సీతారాం ప్రాజెక్ట్ పూర్తి చేస్తే రైతులకు ఎంతో మేలు జరిగేదన్నారు.కెసిఆర్ పదేండ్ల పాలనలో ప్రజల్లో వ్యతిరేకత పెరగటంతో 2023లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకు ఓట్లు వేసి రేవంత్ సర్కారును గద్దెనెక్కించారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం 17 నెలల కాలంలో ప్రజలతోపాటు, రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజా వ్యతిరేకతను మూట కట్టుకుందన్నారు.పాలకుల ప్రజావ్యతిరేక చర్యలను నిరసిస్తూ జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు. గ్రామ,గ్రామాన రైతు సంఘం బలోపేతం చేస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా చేయాలన్నారు.రైతులకు సమస్యలు వస్తే రైతు సంఘం గుర్తు రావాలని,గ్రామాలలో రైతు కమిటీలు ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలవాలన్నారు.సీతారాం ప్రాజెక్ట్ పూర్తి కావాలంటే రూ 19 వేల,900 కోట్లు కావాలని ఇటీవల కాలంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారన్నారు.ప్రజా సమస్యలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని ఆయన ధ్వజమెత్తారు. ఇటీవలకాలంలో కేంద్ర ప్రభుత్వం రైతుల పండించిన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించడం సిగ్గుచేటున్నారు.వరి పంటకు రూ 69 ప్రకటించడం దారుణమని బొంతు రాంబాబు చెప్పారు.పెరిగిన ధరలు రైతులకు సరిపోవని ఆయన వివరించారు.జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధిలో శూన్యం మన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలే శరణ్యమన్నారు.వ్యవసాయ రంగాన్ని కావాలనే పాలకులు సంక్షోభములకు నెట్టి,దేశాన్ని దోపిడీ చేసే దోపిడి దొంగలకు దేశ సంపదను కట్టపెట్టాలని ప్రధాని మోడీ చర్యలు ఉన్నాయన్నారు.దేశ ప్రధాని ప్రధాని మోడీ చర్యలకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు కలిసి ఏన్కూర్ కెనాల్ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం నుండి నీటిని ఆంధ్రకు తరలించేందుకు కుట్ర పూనారన్నారు, భూభారతి చట్టంతో రైతుల సమస్యలు పరిష్కారం కావుని,ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న దృష్ట్యా రైతులకు రైతు భరోసా నిధులు మంజూరు చేయాలని,వ్యవసాయ అధికారులు నిరంతరం రైతులకు అందుబాటులో ఉండి నకిలీ విత్తనాలు అరికట్టేందుకు కృషి చేయాలని మాదినేని కోరారు. రైతు సంఘం మధిర డివిజన్ నాయకులు మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ జూన్ 4న బోనకల్ మండలం రావినూతలలో జరిగే మధిర డివిజన్ రైతు సదస్సులో ముదిగొండ మండలం నుండి అధిక సంఖ్యలో రైతులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.అనంతరం రైతు సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. రైతు సంఘం మండల అధ్యక్షులుగా కందుల భాస్కరరావు,ప్రధాన కార్యదర్శిగా కోలేటి ఉపేందర్ రావు తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, వీరితోపాటు 15 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈకార్యక్రమంలో ముదిగొండ సొసైటీ వైస్ చైర్మన్ బట్టు పురుషోత్తం,రైతు సంఘం నాయకులు మంకెన దామోదర్,టీఎస్ కళ్యాణ్, వేల్పుల భద్రయ్య,పయ్యావుల పుల్లయ్య బొజ్జ అశోక్,మరికంటి వెంకన్న,యలమద్ది శ్రీనివాస్, పుచ్చకాయల రమేష్,పుచ్చకాయల లక్ష్మయ్య, యడ్లపల్లి నరసింహారావు,తాళ్లూరి రామనాథం,కె కుటుంబరావు,బొజ్జ వెంకట్,కోలేటి వెంకటేశ్వర్లు, మేడా నారాయణ,బండి శేఖర్,సామినేని రామయ్య,చావా శ్రీనివాసరావు,కోలేటి కొండయ్య, తోటకూరి వెంకటేశ్వర్లు,బుర్ర ధర్మయ్య,చెన్ను అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బువ్వ బండితో పేదల ఆకలి తీర్చడం అభినందనీయం: నీలం మధు ముదిరాజ్

**తెల్లాపూర్ మున్సిపాలిటీలో కొల్లూరు సత్తయ్య ఆధ్వర్యంలో నిర్వహణ..**

**శనివారం కొల్లూరు అమృత - సత్తయ్య దంపతుల వివాహ వార్షికోత్సవానికి హాజరై శుభాకాంక్షలు తెలిపి అభినందించిన నీలం**



**వాయిస్ టుడే న్యూస్ పటాన్‌చెరు :** తెల్లాపూర్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కొల్లూరు భరత్ తల్లి తండ్రులు శ్రీమతి అమృత - సత్తయ్య వివాహ వార్షికోత్సవ వేడుకలకు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటేస్టేడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్తయ్య దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గత ఐదేండ్లుగా బువ్వ బండి తో పేద ప్రజల కడుపు నింపుతున్న కొల్లూరు భరత్ ను అభినందించారు. బహు జనులు, పేదల కోసం కొల్లూరు సత్తయ్య అనేక సేవా కార్య క్రమాలు నిర్వహించడమే కాకుండా వారి హక్కుల కోసం కృషి చేశారని కొనియాడారు. తండ్రి చూపిన బాటలో పయ నిస్తున్న ఆయన తనయుడు భరత్ పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. తెలంగాణ లోనే ఎక్కడ లేని విధంగా గద్దర్ విగ్రహాన్ని తెల్లాపూర్ లో స్థాపించడమే కాకుండా స్మారక పార్క్ ను అభివృద్ధి చేయ డానికి కృషి చేయడం అభినందించాల్సిన విషయమన్నారు. పేదల ఆకలి తీర్చుతూ వారికి అండగా నిలబడుతున్న సత్తయ్య దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెల్లపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నాయికోటి కృష్ణ,వడ్డే నరసింహ,పాండు, మధుసూదన్, కిట్టు,భిక్షపతి,తదితరులు పాల్గొన్నారు..

# జనరల్ మేనేజర్ కార్యాలయం వర్క్ షాపులను ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే31 :** సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యం లో కొత్తగూడెం లో 3ఇంక్లైన్ నందు నూతనంగా నిర్మించిన జనరల్ మేనేజర్ కార్యలయం ఏరియా వర్క్ షాప్ లను ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక, ప్రణాళిక ఇంధనశాఖామాత్యులు గౌరవ భట్టి విక్రమార్క మల్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యం లో కొత్తగూడెం ఏరియా 3ఇంక్లైన్ నందు నిర్మించిన జనరల్ మేనేజర్ కార్యలయం ఏరియా వర్క్ షాప్ లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక, ప్రణాళిక ఇంధనశాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ శనివారము రోజున ప్రారంభోత్వవ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పాల్గొని ప్రారంబించడం జరిగింది. ఈ సంధర్భముగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక, ప్రణాళిక ఇంధనశాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ తెలంగాణ రాష్ట్రానికి తల మానికం అని ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ను అభివృద్ధి బాటలో నడిపిస్తున్న కార్మికులకు అభినందనలు తెలిపారు. సింగరేణి పరి వాహక ప్రాంతంలో ఉన్న బొగ్గు గనుల బ్లాకులను ఇతర సంస్థలకు వెళ్లకుండా సింగరేణికి ఆ బ్లాకులు వచ్చేలా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. సింగరేణి ఛైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ శనివారం ఎంతో ఆనందకరమైన రోజు. సింగరేణి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు, సహాయ సహకారాలు, ప్రోత్సాహం ఉంటుందన్న భరోసా నింపేందుకు శనివారం ముఖ్య అతిథిగా విచ్చేసిన మన ఉప ముఖ్యమంత్రి వర్యులు, ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు కి సింగరేణీయులందరి తరుపున కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతోంది. సింగరేణి ఉత్పత్తి చేసి సరఫరా చేస్తున్న బొగ్గుతో దేశంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలతో పాటు సిమెంట్, స్పాంజ్ ఐరన్, హెవీ వాటర్ ప్లాంట్, సిరామిక్స్, ఫార్మా తదితర 2 వేల కంపెనీల మనుగడ కోసం అక్కడ పనిచేస్తున్న లక్షలాది మంది ఉపాధికి బాటలు వేస్తోంది. సింగరేణి అంటే బొగ్గు ఉత్పత్తి చేసే కంపెనీగా చాలా ఏళ్లుగా గుర్తింపు ఉంది. కానీ నేడు మనం చేపట్టిన వ్యాపార విస్తరణ చర్యలతో సింగరేణి కాలరీస్ అంటే థర్మల్ విద్యుత్ రంగంలోనూ, సోలార్ విద్యుత్ ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తిలోనూ తనదైన మార్కును చాటుతోంది. దేశంలోని బొగ్గు సంస్థల్లో థర్మల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి రంగంలోకి అడుగు పెట్టిన తొలి బొగ్గు కంపెనీగా గుర్తింపు పొందింది. రాష్ట్ర ఇంధన అవసరాలను తీర్చడంలో సింగరేణి థర్మల్ ప్రాజెక్టు ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుందని అన్నారు.



శనివారం కొత్తగూడెం 3ఇంక్లైన్ నందు నిర్మించిన జనరల్ మేనేజర్ కార్యలయం ఏరియా వర్క్ షాప్ లకు దాదాపుగా 7.66 కోట్ల వ్యయంతో నిర్మించమని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక, ప్రణాళిక ఇంధనశాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లుతో పాటు కొత్తగూడెం శాశన సభ్యులు కునంనేని సాంబ శివ రావు, వైరా శాశన సభ్యులు రాందాస్ మాలోత్ కొప్పుల రాజు, ఎస్సి & ఎస్టి, ఓబిసి నేషనల్ కొర్డినేటర్, సింగరేణి సి&ఎండి ఎన్.బలరామ్, భద్రాద్రి జిల్లా ఎస్పి బి. రోహిత్ రాజు, డైరక్టర్ (ఈ&ఎం) డి.సత్యానారాయణ రావు, డైరక్టర్(ఆపరేషన్ ) ఎల్.వి. సూర్యనారాయణ , డైరక్టర్(పా) & (పి&పి) కొప్పుల వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం ఏఐటియూసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియూసి జనరల్ సెక్రటరీ బి.జనక్ ప్రసాద్, సిఎంఓఏఐ వైస్ ప్రెసిడెంట్ పి. రాజీవ్ కుమార్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెమ్ రాజు, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రెటరీ వి. మల్లికార్జున రావు, కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, అధికారులు, పోలీస్ సిబ్బంధి, ఉద్యోగులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డుమీద రోడ్డు వేయాలనుకోవడం అవివేకం, అశాస్త్రియం

## సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్



**కుత్బుల్లాపూర్ మే 31(వాయిస్టుడే) :** మక్దుమ్ నగర్ నుండి సీసల బస్తి వెళ్లే దారి నూతనంగా సిసి రోడ్డు వేయడానికి కాంట్రాక్టర్ వారం రోజుల క్రితం రోడ్డును జెసిబి తో తోవి వదిలేయడం వల్ల ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని తెలుసుకొని నేడు సిపిఐ బృందం ఆ ప్రాంతాన్ని పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా స్థానికులు సిపిఐ నాయకత్వంతో మాట్లాడుతూ వారం రోజుల కింద తవ్వి అలాగే వదిలేశారని, తవ్వినప్పుడు డ్రైనేజ్ మూతలు పగలడం వల్ల డ్రైనేజ్ పొంగిపొర్లుతుందని ఈ విషయం తెలిసినప్పటికీ అటు కాంట్రాక్టర్ ఇటు అధికారులు కనీస చర్యలు తీసుకోలేదని, అలాగే రోడ్డుపైనే మరో రోడ్డు వేయడం అధికారుల అలసత్వానికి నిదర్శనం అని అన్నారు. ఇదే విషయాన్ని ఏ ఈ తిరుపతి సిపిఐ కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడగా మాకు డిపిఆర్ అలాగే ఉన్నది మేము అలాగే వేస్తామని చెప్పడం ఒక అధికారి నిర్లక్ష్యం తెలియజేస్తుందని, ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయడం తగదని కేవలం కాసుల కక్కుర్తి పడకుండా ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శిలు హరినాథ్ రావు, రాములు, కార్యవర్గ సభ్యులు వి శ్రీనివాస్, సదానంద్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు,స్థానికులు వంశీ, విష్ణు, రామ్ రెడ్డి, సిపిఐ నాయకులు సాయిలు, ఇమామ్, రవి, సామెల్, ప్రభాకర్ మరియు బస్తివాసులు పాల్గొన్నారు.

# ఉప్పల్లో సీనియర్ జర్నలిస్ట్ మాదిరాజు సురేష్ గుండెపోటుతో మృతి

**పూజ చేస్తూ తీవ్రంగా గుండెపోటు రావడంతో అకస్మాత్తుగా పడిపోయిన జర్నలిస్ట్ సురేష్.. నా పతిని దేవుడైనా కాపాడపాయేనని.. ఆయన సతీమణి..కూతురు..కన్నీరు మున్నీరు**



**ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):-** ఉప్పల్లో ప్రజా దర్బార్ దినపత్రికలో సీనియర్ రిపోర్టర్ గా పనిచేస్తున్న జర్నలిస్టు మాదిరాజు సురేష్ (52) శనివారం ఉదయం తన నివాసంలో పూజ చేస్తూ తీవ్ర గుండెపోటు రావడంతో ఆకస్మాత్తుగా కింద పడిపోవడంతో కుటుంబ సభ్యులు అతన్ని టి ఎక్స్ హాస్పిటల్ కి తరలించగా అతనికి గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు హాస్పిటల్ వైద్యులు దృవీకరించారు. ఉప్పల్ ప్రాంతంలో మూడు దశాబ్దాల పాటు జర్నలిస్టుగా సురేష్ పనిచేసి ప్రజలకు విశేష సేవలందించి ప్రజల మన్ననలు పొందారు. పార్థివ దేహాన్ని కళ్యాణపురిలోని అతని నివాసానికి తరలించి సందర్శకుల నిమిత్తం వారి నివాసం వద్ద మధ్యాహ్నం వరకు ఉంచారు. మృతి చెందిన సురేష్ పార్థివ దేహాన్ని సందర్శించి వారిలో రాష్ట్ర బి ఆర్ ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్,ఆకుల మహేందర్ నివాళులు అర్పించి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు సురేష్ అంతక్రియలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్,గొర్రెగె కృష్ణ, రావుల బాలకృష్ణ గౌడ్, సతీష్, సుమన్ శర్మ, శ్రీనివాస్ శర్మ, రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారి వెంకట్రావు,ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నిని ఫణిందర్, బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట ధర్మారెడ్డి, పరమేష్ సింగ్,దేవసాని బాలచందర్, గోనే శ్రీకాంత్, కొల్లు బాలరాజు , రామరాజు యాదవ్, బోరంపేట మురళీకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి, పంగా మహేందర్ రెడ్డి, ఈరెల్లి రవీందర్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు పబ్బితి శేఖర్ రెడ్డి లు సురేష్ పార్టీవ దేహానికి నివాళులర్పించారు. సురేష్ ను ఆసుపత్రికి తరలించిన నుండి వారి స్వగ్రామం ఖమ్మం జిల్లా వైరా మండలం దాచాపురం గ్రామానికి పార్థివ దేహాన్ని సాగనంపే వరకు దగ్గరుండి ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు సహాయ సహకారాలు అందించి అవసరమైన ఏర్పాట్లు చేశారు. కదా మృతి చెందిన జర్నలిస్ట్ సురేష్ కు భార్య ఒక కూతురు ఉన్నట్లు సమాచారం. మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి.. కుటుంబ సభ్యులకు ఒకరికి ప్రభుత్వం ఉద్యోగ అవకాశం కల్పించాలి:- మృతి చెందిన జర్నలిస్టు సురేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని వారికి ఆర్థిక సాయం అందజేసి, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, అదేవిధంగా ఇంటి స్థలాన్ని కేటాయించి ఇంటి నిర్మాణం కోసం రుణ సాయం అందజేయాలని ఉప్పల్ ప్రింట్ మీడియా,ఎలక్ట్రాన్ మీడియా జర్నలిస్టులు ప్రభుత్వాన్ని కోరారు.

# సుపరిపాలనకు ప్రతిరూపం మరాఠా రాణి అహల్యబాయి హెూల్కర్ : మాధవరం కాంతారావు

**అహల్య బాయి 300వ జయంతి ఉత్సవాలకు కార్యాచరణ సిద్ధం**

**జూన్ 1న నర్సాపూర్ చౌరస్తా బాబు జగ్జీవన్ రాం విగ్రహం నుండి శోభాయాత్ర**



**కూకట్పల్లి, మే 31(వాయిస్ టుడే) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని సు పరిపాలనకు ప్రతిరూపంగా మరాఠా రాణి అహల్యాబాయి హెూల్కర్ నిలిచిందని భాంతీయ జనతా పార్టీ కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు అన్నారు. ధర్మ పరిరక్షణకు, సుపరిపాలనకు, మహిళా సాధికారతకు నిలువెత్తు నిదర్శనమైన మరాఠా మాల్వా సామ్రాజ్యపు హెూల్కరు వంశ మహారాణి, రాజమాత, పుణ్యశ్లోక శ్రీ శ్రీ శ్రీ అహ ల్యాబాయి హెూల్కర్ 300వ (త్రిశత) జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని జూన్1న బాలానగర్-నర్సాపూర్ చౌరస్తా, బాబు జగ్జీవన్ రాం విగ్రహం నుండి రాజు కాలనీ, అంబేద్కర్ విగ్రహం, వరకు శోభాయాత్ర ర్యాలీ చేపడుతున్నట్లు కాంతారావు పేర్కొన్నారు. ఈ ర్యాలీలో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులుఈటెల రాజేందర్, తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులు యన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్, మాధవి, జయశ్రీ, మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ యస్.మల్లారెడ్డి పాల్గొంటారని, ఎన్నో హిందూ దేవాలయాలను, దర్మశాలలను నిర్మించి సనాతన హిందూ ధర్మ పరిరక్షణ చేసిన వీరవనిత అహల్యాబాయి హెూల్కర్ చరిత్రను నేటితరానికి తెలియజేస్తూ కొనసాగే శోభాయాత్రలో ప్రతిఒక్కరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కాంతారావు పిలుపు నిచ్చారు.



## కల్యాణ లక్ష్మి , షాది ముభారక్ చెక్కుల పంపిణీ :- ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

**ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):-** ఉప్పల్ తహసిల్ కార్యాలయంలో ఉప్పల్ మండలానికి చెందిన 122 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చెక్కుల పంపిణీ కార్యాలయం పారదర్శకంగా జరగాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయల తో తులం బంగారం ఇవ్వాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ మే 31(వాయిస్టుడే) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద బి.విజయ లక్ష్మి కి రూ.60,000/-, ఎర్రబెల్లి సుష్మ కు రూ.60,000/-ల సిఎంఆర్ఆఫ్ చెక్కులు అందజేశారు..అనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ఈ సందర్బంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ పేదలకు కొండంత అండగా మారిందాన్నారు. రాష్ట్రంలో ప్రతి సామాన్యునిడికి సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఢ సంకల్పం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా ప్రత్యేక చొరువతో ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సదుపాయాలు, సేవలు చాలా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

**కుత్బుల్లాపూర్ మే 31(వాయిస్ టుడే) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ నియోజకవర్గానికి చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్య కర్తలు, అభిమానులు పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా వారు సాను కూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**::: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ**

**కుత్బుల్లాపూర్ మే 31(వాయిస్ టుడే) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మంజూరు చేయించిన రూ.4,55,500/- సిఎం రిలీఫ్ ఫండ్ సంబంధిత 16 చెక్కులను మరియు శంభీపూర్ నివాసులు అర్కల శ్రీదేవి ప్లాస్టిక్ సర్జరీ కొరకు మంజూరు చేయించిన %=ం%.75,000 నిమ్స్ ఎల్ఓసిని లబ్ధిదారులు అందజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు జక్కుల శ్రీనివాస్ యాదవ్, సుధాకర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, డైరెక్టర్ అర్కల జీతయ్య, మునిసిపల్ బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ శమీర్పేట్ రంగయ్య, నాయకులు ఆకుల బాబు, తిరుమలేష్, అర్కల సురేష్, ప్రవీణ్ నాయక్, నరసింహ రెడ్డి, మహేష్, మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్లో నీటి సమస్యలపై బీజేపీ ఆందోళన - ఎంపీ ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో హెచ్ఎండబ్ల్యూఎస్ కార్యాలయం ఎదుట ధర్నా

**కుత్బుల్లాపూర్ మే 31(వాయిస్టుడే) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వివిధ బస్థిలలో కాలనీలలో నీటి సమస్య మరియు మురుగునీటి సమస్యపై భారతీయ జనతా పార్టీ ఎంపీ ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్ బి ఆఫీస్ ముందు ధర్నా లొ ఎంపీ ఈటెల రాజేందర్ గారితో గ్రేటర్ హైదరాబాద్ భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్స్



## బస్వాపురం ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన అందరికి నష్ట పరిహారం విడుదల చేయాలి:-మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగీర్

**ఫేస్ 16 లో భాగంగా ప్రతీఒక్కరికి పరిహారం అందిస్తాం - ఆర్డీఓ హామీ**

**పరిహారం విడుదలకు కృషి చేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు:-బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్**

**భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):-** బస్వాపురం ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన బీ ఎన్ తిమ్మాపురం మరియు ఇతర గ్రామాల ప్రజలందరికీ అందరికి పరిహారం విడుదల చేయాలని కోరుతూ భువనగిరి ఆర్డీఓ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్ మాట్లాడుతూ బీ ఎన్ తిమ్మాపురలో ప్రాజెక్టు16వ ప్యాకేజీ లో భాగంగా ముంపుకు గురౌతున్న నివాసాలు, స్థలాలకు మరియు భూములకు సంభందించిన పరిహారం సుమారు నూట తొమ్మిది కోట్ల రూపాయలు రావాల్సిఉన్నదని దానిలో భాగంగా ముప్పై కోట్ల రూపాయలు ఐదు రోజుల క్రితం విడుదల అయ్యాయని ఇందుకోసం కృషి చేసిన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.అయితే విడుదలైన డబ్బులో కొందరికే మాత్రమే అకౌంట్లలో డబ్బులు జమ అయ్యాయని , అక్కడ ఇండ్లు కోల్పోయిన దళితులకు డబ్బులు జమకాలేదని ఆవేదనతో గ్రామ దళితులంతా ఆర్డీఓ కార్యాలయానికి రావడం జరిగిందని అన్నారు. వినతిపత్రం స్వీకరించిన ఆర్డీఓ సానుకూలంగా స్పంధించి ఈ పది మందితో పాటుగా మరో పదిహేను మందికి కూడా పరిహారం అందజేస్తామని ఎలాంటి అపోహలను నమ్మొద్దని ఇందుకు సంబంధించిన ప్రాసెస్ జరుగుతున్నదని చెప్పారు.ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య,సామాజిక ప్రజా సంఘాల నాయకులు ఇటుకల దేవేందర్, సురుపంగ శివలింగం,దుబ్బ రామకృష్ణ గ్రామస్తులు బిచ్చల మైసయ్య, నాగారం ఉపేందర్,బిచ్చల మహేష్, నాగారం పరమేష్, బిచ్చల మహేష్ మరియు యువకులు ,మహిళలు పాల్గొన్నారు.



## రహదారుల నాణ్యతలో రాజీ పడవద్దు

**పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..**

**పటాన్చెరు డివిజన్లో చేపడుతున్న రహదారుల నిర్మాణ పనుల పరిశీలన**

**వాయిస్ టుడే న్యూస్ పటాన్చెరు :** జిహెచ్ఎంసి పరిధిలోని కాలనీలలో చేపడుతున్న రహదారుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని.. లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులకు సూచించారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీలో కోటి 55 లక్షల రూపాయలతో చేపడుతున్న సిసి మరియు బి టి రోడ్డు నిర్మాణం పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. రోడ్ల నిర్మాణ సమయంలో నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రమాణాలకు భిన్నంగా రోడ్డు నిర్మాణం జరిగితే సంబంధిత కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా రోడ్ల నిర్మాణాలు పూర్తి చేసి.. ప్రజలకు అందుబాటులోకి తీసుకునే రావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ శివకుమార్ పాల్గొన్నారు.

## మిస్ తెలుగు యూఎస్ఏ పోటీలో మెరిసిన గీతం పూర్వ విద్యార్థిని

**మిస్ తెలుగు యూఎస్ఏ రన్నరప్ కిరీటం, పీపుల్స్ ఛాయిస్ అవార్డులు కైవసం**



**వాయిస్ టుడే న్యూస్ పటాన్చెరు :** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిని చూర్ణికా ప్రియ కొత్తపల్లి మిస్ తెలుగు యూఎస్ఏ 2025 పోటీలో రెండు ప్రతిష్టాత్మక టైటిళ్లను సాధించినట్టు శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరంలో జన్మించిన చూర్ణిక, ప్రస్తుతం అమెరికాలోని సెంట్రల్ ఫ్లోరిడా విశ్వవిద్యాలయంలో ఎంఎస్ చదువుతున్నారని, గీతంలో బీటెక్ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్–2024) పట్టభద్రురాలని తెలిపారు. మిస్ తెలుగు యూఎస్ఏ 2025 పోటీలో ఆమె మొదటి రన్నరప్ కిరీటాన్ని గెలుచుకోవడమే గాక, దాదాపు 7,200 పైగా ప్రజా ఓట్లను సంపాదించి, సమీప పోటీదారు కంటే 1,300 మెజారిటీతో గౌరవనీయమైన పీపుల్స్ ఛాయిస్ అవార్డును కూడా అందుకున్నట్టు తెలియజేశారు. ఈ పోటీలలో తనకు మద్దతు ఇచ్చిన ప్రతిఒక్కరికీ పేరుపేరునా చూర్ణిక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ విజయం తనొక్కరిదే కాదని, ఇది తనను నమ్మిన, తనకు ఓటు వేసిన, ప్రతి అడుగులో తనను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ చెందుతుందన్నారు. వారి మద్దతు పెద్ద కలలు కనడానికి బలాన్నిచ్చిందని అభిప్రాయపడ్డారు. సాంకేతిక విద్యతో పాటు 14 ఏళ్లగా భరత నాట్య కళాకారిణిగా ఆమె శాస్త్రీయంగా శిక్షణ పొందుతోందని, ఈ కళాత్మక ప్రయాణం ఆమెకు క్రమశిక్షణ, సృజనాత్మకత, స్థితిస్థాపకతను ఇచ్చిందన్నారు. బలమైన విద్యా పునాది, కళల పట్ల లోతైన నిబద్ధత, అంతర్జాతీయ వేదికలపై పెరుగుతున్న గుర్తింపుతో, చూర్ణిక, గీతం యొక్క స్ఫూర్తిని ఉదాహరణగా చూపిస్తోందని తెలిపారు. శ్రేష్ఠత, ఆశయం, సమాజ సేవ, శాశ్వత ప్రభావాన్ని చూపాలనే సంకల్పంతో, ఆమె కొత్త మార్గాలను అన్వేషిస్తూ, ప్రపంచ సంబంధాలను నిర్మిస్తూ, స్ఫూర్తిని కొనసాగిస్తున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం

**నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యం**

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**మొదటి విడతలో 2047 మంది లబ్ధిదారులకు ఇళ్ళ మంజూరు**

**నియోజకవర్గం వ్యాప్తంగా 3500 ఇళ్ల మంజూరు..**

**లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలి..**



**వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు :** రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం చిన్న కంజర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుడి గృహ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు సొంత స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ సొంతింటిని నిర్మించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా 3500 ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని గుర్తించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా అర్హులకే వీటిని కేటాయించడం జరిగిందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని దుర్వినియోగం చేయకుండా ఇళ్లను నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్ల కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు. మొదటి విడతలో 2047 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇళ్ల నిర్మాణ దశకు అనుగుణంగా నిధులు విడుదల అవుతాయని తెలిపారు. చిన్న కంజర్ల గ్రామంలో 65 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రంగారావు, ఎంపీడీవో యాదగిరి, గృహ నిర్మాణ శాఖ డిఈ రవీందర్, గ్రామీణ నీటిపారుల శాఖ డిఈ శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్‌ను తెలంగాణ జాతిపిత అని జీవో జారీ చేయాలి

**ట్యాంక్ బండ్ పైన కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలి**

**తెలంగాణ బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేశాచారి**



**సికింద్రాబాద్, మే 31 (వాయిస్ టుడే ప్రతినిధి):** ప్రొఫెసర్ జయశంకర్ అసలైన తెలంగాణ జాతిపిత అని ప్రభుత్వం జీవో జారీ చేయాలనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేశా చారి విజ్ఞప్తి చేశారు. శనివారం చిక్కడపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ అని డిక్లేర్ చేశారని అయినా కొంతమంది పద్మ శాలి సోదరులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ని జాతిపిత గా నామకరణం చేయాలని కోరుతున్నారనీ, తెలంగాణ కోసం ఆజన్మ బ్రహ్మచారిగా తన 70 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితాన్ని తెలంగాణ కోసం త్యాగం చేసిన మహానీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని జయశంకర్ సారే నిజమైన తెలంగాణ జాతిపిత అని తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గురించి తెలియంది కాదని, తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను సజీవంగా దీర్ఘకాలికంగా ఒకే అంశం పట్ల నిబద్ధతతో జీవితాంతం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అనేక రచనలు చేసి అనేక సంస్థలతో పార్టీలతో కలిసి నడిచి, తెలంగాణ కోసం రాష్ట్ర ఏర్పాటు కోసం, ఏ రాజకీయ నాయకుడు పోరాడినా వారికి కావాల్సిన సమాచారాన్ని అందించడమే కాకుండా దేశంలో 33 పార్టీ నేతల నుండి రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా సంతకాలతో కూడిన తీర్మానాలు సేకరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వివిధ కమిషన్ల మందు కు, ప్రజల ముందుంచిన మహానుభావుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తొలి మలి ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన విషయం అందరికీ తెలిసిందని, అలాంటి వ్యక్తిని తెలంగాణ జాతిపితగా ఉద్యమకారులు, రాజకీయ నాయకులు, సకలజనులు కొలుచుకుంటున్న విషయం గుర్తు తెలిసిందని, కానీ అక్కడక్కడ వారి వారి ప్రాపకం కోసం కొందరు పేర్లు సూచిస్తున్నారని అభాసపాలు చేస్తున్నారని, కావున జయశంకర్ అసలైన తెలంగాణ జాతిపితగా జీవోను జారీ చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. అలాగే సచివాలయంలోనూ ట్యాంక్ బండ్ పైన ప్రొఫెసర్ జయశంకర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, కాసోజు శ్రీకాంతాచారి పేరు న స్కిల్ యూనివర్సిటీకి నామకరణం చేయాలని కోరారు.

## త్వరలో బదిరుల రాష్ట్ర, జాతీయ స్థాయి ఆసియా కప్ క్రికెట్ పోటీలు

**తెలంగాణ స్టేట్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ద డెఫ్ (టిఎస్ సిఏడి)...**

**బదిరుల నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక....**



**సికింద్రాబాద్, మే 31 (వాయిస్ టుడే ప్రతినిధి):** త్వరలో బదిరుల రాష్ట్ర, జాతీయ స్థాయి ఆసియా కప్ క్రికెట్ పోటీలు జరపనున్నట్లు తెలంగాణ స్టేట్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ద డెఫ్ (టి ఎస్ సి ఏ డి) నిర్ణయించింది. శనివారం రోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టిఎస్సిఏడి ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో డి ఎస్ డి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటమణి వెంకటేష్ గౌడ్, నేషనల్ ఇన్స్టిట్యూట్ హియరింగ్ అధినేత చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా టీఎస్ సిఏడి రాష్ట్ర అధ్యక్షులు వల్లభనేని ప్రసాద్ కార్యదర్శి చిరంజీవి లు హాజరై మాట్లాడారు. హైదరాబాద్ నగరంలో రాష్ట్రస్థాయి జాతీయస్థాయి ఆసియా కప్ క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు, రాష్ట్ర అధ్యక్షుడిగా టీ చిరంజీవి, కార్యదర్శిగా వల్లభనేని ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా వి.జయప్రకష్, జాయింట్ సెక్రటరిగా షకీల్ ఖాన్, ట్రెజరరీగా ఇమ్రాన్ తో పాటుగా ఏడుగురు సభ్యుల తో కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పది ఉమ్మడి జిల్లాల నుండి 30 మంది బధిరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల లోపు అభయహస్తం ఇస్తే దోస్తీ లేకుంటే కుస్తీ

**దళిత గిరిజన ఆదివాసి జెఏసి కరపత్రం ఆవిష్కరణ**

**సికింద్రాబాద్, మే 31 (వాయిస్ టుడే ప్రతినిధి):** అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో డాక్టర్ అంబేద్కర్ పేరున అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని ప్రవేశ పెట్టి ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు కుటుంబానికి రూ. 12 లక్షలు అందిస్తామని చెప్పిన హామీని స్థానిక సంస్థల ఎన్నికల ముందు అమలు చేస్తే కాంగ్రెస్ తో దోస్తీ చేస్తామని లేకుంటే కుస్తీ తప్పదని దళిత, గిరిజన, ఆదివాసీ జెఏసీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంబేద్కర్ అభయ హస్తం సాధనకోసం జూన్ 26న హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నందు మధ్యాహ్నం 2 గంటల నుండి రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరగనుందని అన్నారు. శనివారం హైద్రాబాద్ ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బొంకూరి సురేందర్ సన్ని, ముత్యపాగ నర్సింగ్ రావ్, సన్ని, కండెల వెంకటేష్, భాదన రఘు, పినపాటి రజని, మారుమళ్ళ మల్లేష్, జవ్వాజి వెంకటేష్ ప్రసాద్, బుల్లెట్ సుజీత్ రావణ్ మేకల, కొంగరి ముఖేష్, దండు వినోద్ కుమార్, విజయ లక్ష్మీ, పినపాటి మధురిమ, మడిపల్లి మొగిలి, బోసెల్లి సురేష్, తగరం శ్రీనివాస్, జగన్నాథం శేఖర్, మడిపల్లి చరణ్ కుమార్, సిలుముల శ్రీనివాస్, కాంపెల్లి నవీన్, కందుల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఎంసీ చైర్మన్‌తో గాంధీ జూనియర్ డాక్టర్స్ సమావేశం

## సమస్యలపై వినతిపత్రం...

**సికింద్రాబాద్ మే 31 (వాయిస్ టుడే ప్రతినిధి):** నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) చైర్మన్ డా. బి.ఎన్. గంగాధర్ తో తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ (టిజేయుడిఎ) సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ (టిజేయుడిఎ) తో ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహించాలని, విద్యార్థులు, జూనియర్ డాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను నిరంతరం చర్చించి పరిష్కరించాల్సిందిగా ఎన్ఎంసీకి అధికారికంగా వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా పిజి విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టాల్సిన అవసరం, జూనియర్ డాక్టర్లు ఎదుర్కొంటున్న అధిక ఒత్తిడి, తీవ్రమైన విధులపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరాన్ని వివరించామన్నారు. తెలంగాణలోని ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో ఉన్న స్టైఫండ్ సంబంధిత అసమానతలు, అసంగతులను ప్రస్తావించామన్నారు. తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ (టిజేయుడిఎ) జూనియర్ డాక్టర్ల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తుందనీ తెలిపారు.

# నకిలీ యూనివర్శిటీలపై చర్యలు తీసుకోవాలి

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు




**సికింద్రాబాద్, మే 31 (వాయిస్ టుడే ప్రతిని):** రాష్ట్రంలో ఇంజనీరింగ్ విద్య ను అందించే పేరుతో నకిలీ బిటెక్ యూనివర్శిటీలు ఏర్పాటు చేసి సంవత్సరానికి లక్షల రూపాయలు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని, ఈ నకిలీ యూనివర్శిటీలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు లెనిన్ గువేరా, జిల్లా ఉపాధ్యక్షులు నాగేందర్, శ్రీమాన్, స్టాలిన్ లు మాట్లాడారు. రాష్ట్రంలో నెక్స్ట్ వేవ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ టెక్నాలజీ (ఎన్ఐఎటి), నానక్ రామ్ గూడ,లిఫ్ట్ స్టార్ట్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ పేరుతో ఫైనాన్స్ డిస్ట్రిక్ లలో ప్రైవేటు అపార్ట్మెంట్స్ తీసుకుని ఐఐటీలో లేదా ఎన్.ఐ.టి.లలో అడ్మిషన్లు రాకపోయిన ఐ.ఐ.టి లాగ, ఎన్.ఐ.టి. స్థాయిలో సి.ఎస్.ఈ.(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్), సైబర్ సెక్యూరిటీ కోర్సుల పేరుతో అడ్మిషన్లు తీసుకుని తరగతులు నడుపుతున్నారనీ, యూ.జి.సి ,ఎ.ఐ.సి.ఈ.టి. అనుమతులు లేకుండా క్యాంపస్ ప్రారంభించి, విద్యార్థులను చేర్పించు కొని భారీగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారన్నారు. ప్రైవేటు డిమ్డ్ యూనివర్శిటీలతో ఎం.ఓ.యు.( మెమోరాండమ్ ఆఫ్ అండర్ స్టాండింగ్) ఉందనే పేరుతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇంత జరుగుతున్నా కనీసం ప్రభుత్వం గాని, ఉన్నత విద్యామండలి చైర్మన్ స్పందించడం లేదన్నారు. లేదంటే వారి తో కుమ్మక్కై లంచాలు తీసుకున్నారో చెప్పాలన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి స్వయంగా విద్యాశాఖ మంత్రిగా ఉండి నకిలీ యూనివర్శిటీలు వచ్చి వందల కోట్లు కొల్లగొడుతున్న ఎందుకు ముఖ్యమంత్రి స్పందించడం లేదో సమాధానం చెప్పాలన్నారు. ప్రస్తుతం ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలో కన్వీనర్ సీట్లు నింపకముందే బి కేటగిరీ సిట్లను డోనేషన్లు లక్షలాది రూపాయలు తీసుకుని అమ్ముకుంటున్నారని, వాటిపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదన్నారు. బి కేటగిరీ సీట్లను ఆన్లైన్లో భర్తీ చేయాలని డోనేషన్లు వసూళ్లు చేస్తున్న కళాశాలను బ్లాక్ లిస్టులో పెట్టాలని, ఫీజులు పెంచకుండా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోందన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలపై టాస్క్ఫోర్స్ కమిటీ వేసి విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. కనీసం తల్లిదండ్రుల అవగాహన కోసమైనా నకిలీ యూనివర్సిటీల పేర్లు ప్రకటిస్తే విద్యార్థుల్ని ఆ యూనివర్సిటీలో చేర్చకుండా ఉంటారని సూచించారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని ఆయన తెలిపారు.

# ఉద్యమకారుల గుర్తింపుపై జూన్ 2న ప్రకటన చేయాలి

### తెలంగాణ ఉద్యమ ఐక్య కార్యచరణ కమిటీ

### తెలంగాణ ఉద్యమ అమరులకు కొవ్వొత్తులతో నీరాజనం



**సికింద్రాబాద్, మే 31 (వాయిస్ టుడే ప్రతినిధి):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ మైన జూన్ 2న ఉద్యమకారుల గుర్తింపు కై ప్రకటన చేయాలనీ, తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల సాధనకై తెలంగాణ ఉద్యమ ఐక్యచరణ కమిటీ ఆధ్వర్యంలో చలో గన్పార్క్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కోదండరాం, తుమ్మల ప్రొఫైల్ రామ్ రెడ్డి లు హాజరై గన్పార్క్ వద్ద తెలంగాణ ఉద్యమ అమరులకు కొవ్వొత్తులతో నీరాజనం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారుల గుర్తింపుకై చట్టబద్ధత కమిటీని వేయాలనీ, రాజకీయ పార్టీలకు అతీతంగా ఉద్యమ సంఘాలతో ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించాలనీ, తద్వారా 250 గజాల స్థలము కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు, పెన్షన్ తో పాటు తగిన సంక్షేమాన్ని భద్రతను కల్పించాలన్నారు. ఉద్యమంలో చితికిపోయిన కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనీ, ఉద్యమకారులపై అక్రమంగా బనాయించిన అన్నిరకాల కేసులను వెంటనే రద్దు చేయాలన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరి, డివిజన్ ల ఏర్పాటు కై రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసికోవాలనీ డిమాండ్ చేశారు. సింగరేణిలో ఓపెన్ కాస్టులను రద్దుచేసి, భూగర్భ గనులను పెంచాలి, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. విభజన హామీ చట్ట ప్రకారంగా బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలనీ, అలాగే టీజిఎస్ ఆర్టిసి ని వెంటనే ప్రభుత్వంలో విలీనం చేయాలన్నారు. టీజిఎస్ ఆర్టిసి కార్మికులకు 2021 2025 పిఆర్సి లను వెంటనే అమలుచేసి, ఉద్యోగ భద్రత కల్పించాలనీ, యూనియన్లను అనుమతించి కార్మికులపై వేధింపులను అరికట్టాలన్నారు. అక్రమంగా తొలగించబడిన దాదాపు 400 మంది ఆర్టీసీ ఉద్యోగులను విధులలోకి తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖలలోని అన్ని ఖాళీలను భర్తీ చేసి, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. వరంగల్ లో ప్రజాయుద్ధ నౌక గద్దర్ పేరుమీద కళాక్షేత్రం నిర్మించి ప్రజా కళలను ప్రోత్సహించాలనీ, తెలంగాణ ఉద్యమ కారులకు నామినేటెడ్ పోస్టులలో 50% రిజర్వేషన్ కల్పించి, స్థానిక సంస్థల ఎన్నికల్లో తగు ప్రాధాన్యత నివ్వాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో క్రియా శీలకంగా పనిచేసిన జర్నలిస్టులను ఉద్యమ కారులుగా గుర్తించి, ఇంటిస్థలం కేటాయించాలనీ డిమాండ్ చేశారు. వివిధ శాఖల్లో ఇప్పటికే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పనులు చేస్తున్న వారిని వెంటనే పర్మినెంట్ చేయాలనీ, అనంతరం కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ విదానాన్ని రద్దు చేయాలన్నారు. విద్య వైద్యం ను ఆధునికరించి పేద, మధ్య తరగతి ప్రజలందరికీ ఉచితంగా వైద్యం అందించాలి. కార్పొరేట్ శక్తుల దోపిడీని అరికట్టాలనీ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక, మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం తొలి మలిదశ ఉద్యమకారుల ఫోరమ్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల జేఏసీ, తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ లు ఉద్యమకారులు కుమారస్వామి, అంజిరెడ్డి, రామగిరి, ప్రకాష్, గొల్లపల్లి నాగరాజు, నగేష్, చంద్రన్న, ప్రసాద్, అంజలి, లావణ్య, స్వరూప, సుజీ, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు

## శ్రమదానం చేసిన పొంగులేటి
## మొక్క నాటిన మీనాక్షి నటరాజన్



పాల్వంచ: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని కిన్నెరసాని వద్ద గల గిరిజన బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం ఉదయం శ్రమదానం చేశారు. ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి స్వయంగా పిచ్చి మొక్కలను తొలగించి, చెత్తను ఎత్తివేసి శుభ్రం చేశారు. ఏఐసిసి తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ ప్రాంగణంలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో మహబూబా బాద్ ఎంపి పోరిక బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# పోలవరం బ్యాక్ వాటర్‌పై జాయింట్ సర్వే



హైదరాబాద్: ఏపిలోని పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ వల్ల తెలంగాణలోని ఆరు వాగుల పరిధిలో ఎదురయ్యే సమస్యలపై సమగ్ర అధ్యయనం చేయాలని కేంద్ర జలసంఘం (సిడబ్ల్యూసి) సానుకూలంగా స్పం దించింది. పోలవరంపై తెలంగాణ ప్రభుత్వం లేవనెత్తుతున్న అభ్యంతరాల మేరకు క్షేత్రస్థాయిలో జాయింట్ సర్వే నిర్వహించాలని నిర్ణయించింది. పోలవరం ప్రాజెక్టకు సంబంధించి న క్రాస్ సెక్షన్లు, ఇతర సాంకేతిక సమాచారా న్ని కూడా సేకరించాలని పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ), సిడబ్ల్యూసి హైదరాబాద్ వి భాగాన్ని ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర జల సంఘం (సిడబ్లూసి) చీఫ్ ఇంజనీర్ (హైడ్రలాజికల్ స్టడీస్ ఆర్గనైజేషన్) విశాల్ గార్గ్ ఆదేశా లు జారీచేశారు. ఈ అధ్యయనానికి అయ్యే ఖ ర్చును పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పిపిఏ) భ రించనున్నది. పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ని ర్మాణం వల్ల బ్యాక్‌వాటర్ కారణంగా తెలంగాణలోని ఆరు ప్రధాన వాగుల్లో డ్రైనేజీ వ్యవస్థకు తీవ్ర అంతరాయం కలుగడంతో పాటు అనేక గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తూ తమ అభ్యంతరాలను కేంద్ర జలసంఘం దృష్టికి తీసుకువెళ్ళింది. ఈ నేపథ్యం లో గత ఏప్రిల్ 8వ తేదీన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అధికారులతో జరిగిన అంతర్రాష్ట్ర సమావేశంలో ఈ ఆరు వాగులపై డ్రైనేజీ సమస్యల అధ్యయనం చేయాలని నిర్ణయించారు. దీనికి అనుగుణంగా, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ కేంద్ర జల సంఘాన్ని అధ్యయనం చేయాలని కోరింది. దీని ఆధారంగా కేంద్ర జల సం ఘం ఈ నెల 23న పోలవరం ప్రాజెక్టు అథారిటీ మెంబర్ సెక్రటరీకి ఒక లేఖ రాసింది.

### ఆరు వాగులపై సర్వే

పోలవరం ప్రాజెక్టు వల్ల తెలంగాణలోని ఆరు వాగుల క్రాస్ సెక్షన్లపై సర్వే కొనసాగనున్నది. అవి తురుబాక వాగు, ఏటపాక స్థానిక వాగు, గోదావరి కుడివైపున ఉన్న మరో స్థానిక వాగు, ఎదుళ్లవాగు,పెద్దవాగు, దొమ్మలవాగులపై ఇరు తెలుగు రాష్ట్రాల అధికారులు అధ్యయనం చేయనున్నారు.

### నిర్దిష్ట వ్యవధుల్లో సర్వే

డ్రైనేజీ సమస్యల అధ్యయనం కోసం ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు సంయుక్తంగా సర్వే చేసి, నిర్దిష్ట వ్యవధుల్లో అంటే 200 మీటర్ల నుంచి 750 మీటర్ల వరకు సర్వే చేయనున్నారు. సర్వేలో ప్రధానంగా వాగుల క్రాస్ సెక్షన్ల వివరాలు, ఆయా వాగులు ప్రధాన గోదావరితో అనుసంధానం, దోమలవాగు విషయంలో కిన్నెరసానితో కలిసే ప్రాంతాల అక్షాంశ, రేఖాంశాల వివరాలను (తగ్గించిన లెవెల్, చైనేజీతో సహా ఎక్సెల్ ఫార్మాట్‌లో) క్షుణ్ణంగా పరిశీలిస్తారు.



## చీరలో వచ్చి చోరీ చేసి
## పురుషుడిగా వెళ్తున్న కిలేడి దొంగ అరెస్ట్

**సికింద్రాబాద్,మే 31(వాయిస్ టుడే ప్రతినిధి):** చీరలో వచ్చి చోరీ చేసి పురుషుడిగా వెళ్తున్న కి (లా) లేడి దొంగ ను వారాసిగూడ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ మేరకు శనివారం ఎస్ హెచ్ ఓ మధుసూదన్ రెడ్డి తో కలిసి ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ నర్సయ్య మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. మచ్చబొల్లారం ప్రాంతానికి చెందిన గడ్డమిది విజయ (42) భర్త మృతి చెందడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురై, సులువుగా డబ్బులు సంపాదించేందుకు దొంగతనాలకు అలవాటు పడి తనకు తెలిసిన వారు, బంధువుల ఇళ్లను ఎంచుకొని పగటిపూట రెక్కి నిర్వహించి తాళాలు వేసిన ఇళ్లల్లో రాత్రిపూట వచ్చి తాళాలు పగులగొట్టి ఇంట్లోకి చొరబడి బంగారు, వెండి ఆభరణాలు దొంగిలించి అదే ఇంట్లో చీరెను వదిలేసి మగవారి దుస్తులు ధరించి పురుషుడి వేషదారణలో ఇంటి నుంచి బయటకు వెళుతుంది. ఇలా దొంగిలించిన బంగారు, వెండి ఆభరణాలు విక్రయించి సొమ్ము చేసుకుంటోంది. ఇదే క్రమంలో పార్శిగుట్టలో నివాసముండే బంధువులు మే 23న వివాహానికి వెళ్లడం గమనించిన విజయ ఆ ఇంటి వద్ద రెక్కి నిర్వహించి రాత్రిపూట ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లో ఉన్న విలువైన 6.7 తులాల బంగారం, కిలో వెండి, 38వేల నగదును దొంగిలించి అక్కడే చీరెను వదిలేసి జిన్ ప్యాంటు, టీ%-%షర్టు ధరించి పురుషుడి లాగా ఇంటి నుంచి బయటకు వెళ్ళిపోయింది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు పార్శిగుట్ట లోని ఇంటి నుంచి అర్ధరాత్రి పూట ఓ మగ మనిషి బయటకు వెళుతున్నట్లు గుర్తించిన పోలీసులు పార్శిగుట్ట నుంచి మచ్చ బొల్లారం వరకు సిసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించి చివరకు విజయను ఆమె ఇంటివద్దనే అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగించిందనీ వెల్లడించారు. విజయపై ఇప్పటికే మూడు కేసులు ఉన్నట్లు, ఓ చోరీకేసు లో ఆమె జైలుకు కూడా వెళ్లినట్లు తెలిపారు. పోలీసులకు చిక్కకుండా ఉండేందుకే చీరెలో వచ్చి చోరీలు చేసి తరువాత పురుషుడి వేషధారణతో వెళ్లిపోతూ అనేక వాహనాలు మారుస్తుందని తెలిపారు. ఆమె వద్ద నుంచి బంగారు,వెండి ఆభరణాలో పాటు నగదును స్వాధీనం చేసుకుని రిమాండ్కు తరలించామని పేర్కొన్నారు.



## తెలంగాణ రజతోత్సవ వేడుకలకు
## తరలి వెళ్లిన కూకట్ పల్లి జర్నలిస్టులు

**కూకట్ పల్లి: మే 31(వాయిస్ టుడే) :** తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని నగరంలోని జలవిహార్ లో నిర్వహించిన కార్యక్రమానికి కూకట్ పల్లి జోన్ నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి కోహీర్ నాగరాజ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్ ల ఆధ్వర్యంలో కూకట్ పల్లి చిత్తరమ్మ ఆలయం నుంచి బస్సులో జలవిహార్ కుచేరుకున్నారు. "తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు "నినాదంతో గత 25 సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం స్వరాష్ట్ర సాధన ఆకాంక్షను నెరవేర్చడానికి సబ్బండ వర్గాలను, సకల జనులను, రాజకీయ పార్టీలను ప్రజాసంఘాలను ఏకతాటి పైకి తీసుకొచ్చిన ఘనత తెలంగాణ జర్నలిస్ట్ ఫోరంకే దక్కుతుందని కష్ట ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్ , ఆర్కె దయాసాగర్ పేర్కొన్నారు. అక్షరాలను ఆయుదంగా మలిచి నాటి నుంచి తెలంగాణ కోసం పరితపించిన తెలంగాణ కలం యోధుడు అల్లం నారాయణ నేతృత్వంలో పురుడు పోసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం తెలంగాణ మనుగడ సాగించినంత కాలం తెలంగాణ మలిదశ ఉద్యమానికి తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం చేసిన తెలంగాణ అక్షర కలం కవాతు,అక్షర పోరు సువర్ణ అక్షరాలతో లిఖించబడి ఉంటుందని అన్నారు. ఇదే స్పూర్తితో తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులపై ఒత్తిడి పెంచి పరిష్కరించేందుకు తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నాటి ఉద్యమ తరహాలో పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సదా మహేష్, భాస్కర్ చారి, కైలాష్, తెల్ల హరికృష్ణ, మహేందర్ నాయక్, రహిమాన్, హరికుమార్, బలరాం, రాజు యాదవ్, షబ్బీర్, నరేష్ సిటీ టైమ్స్, నాగమణి, ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రావణ్, నాగరాజు, ఆర్కే పటేల్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన రాజకీయాలు చేస్తాను తప్ప..
## చిల్లర రాజకీయాలు చేయను: హరీష్‌రావు



పిసిసి అధ్యక్షుడి హోదాలో ఉండి మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్న చిల్లర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు పేర్కొన్నారు. సూటిగా ఎదుర్కొనే ధైర్యం లేక దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అంటూ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. విలువలకు తిలోదకాలు ఇచ్చి,సిఎం రేవంత్‌రెడ్డి బాటలోనే మీరూ నడుస్తున్నారని మహేష్‌కుమార్ గౌడ్‌ను ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. బట్ట కాల్చి మీద వేసినంత మాత్రానా అబద్దాలు, నిజం అయిపోవు అని పేర్కొన్నారు. పెళ్ళి లోనో, చావు లోనో కలిసిన సందర్భాలే తప్ప ఆయన ఆరోపించినట్లు ఇతర పార్టీ నాయకులను గానీ, తమ పార్టీ నుంచి వెళ్లిన నాయకులను గాని ఎప్పుడూ తాను వ్యక్తిగతంగా కలిసింది లేదని అన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు చేస్తాను తప్ప, మహేష్‌కుమార్ గౌడ్ లాగా చిల్లర రాజకీయాలు చేసి లబ్ధి పొందాలని చూడను అని పేర్కొన్నారు. ఇలాంటి ఆరోపణలు మానుకొని, స్థాయికి తగ్గట్లు వ్యవహరించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలుపై దృష్టి పెట్టాలని మహేష్ కుమార్ గౌడ్‌కు హరీష్‌రావు సూచించారు.